కావలెను

ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక
The Largest Circulated Telugu Fortnightly

సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సాహవంతులైన యువకులు జర్నలిస్ట్లుగా ఎదిగే గొప్ప సదావకాశం..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణాలోని అన్ని జిల్లాల్లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్మెంట్ మేనేజర్లు, సర్క్యులేషన్ ఇన్‌చార్జిలు కావలెను

వెంటనే కావలెను
• బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు
ఆర్‌సి ఇన్‌చార్జిలు • మండల రిపోర్టర్లు

అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు
వాట్సాప్: 8309979541, 9848194722



# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి : 24 | సంచిక : 122 | హైదరాబాద్ | శుక్రవారం, 8 మార్చి 2024 | పేజీలు : 8 | వెల: రూ.1/

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR


## బెర్లిన్‌లో అంతర్జాతీయ పర్యాటక ట్రేడ్ ఫెయిర్

ట్రేడ్ ఫెయిర్‌లో 109 దేశాలు, తెలంగాణ ప్రత్యేక విభాగం



(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)
జర్మనీ లోని బెర్లిన్లో అంతర్జాతీయ ట్రేడ్ ఫెయిర్ ఘనంగా జరిగింది. ఈ ఫెయిర్ లో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రమేష్ చెన్నమనేనితో పాటు శైలజా రామయ్యర్ ఐఏఎస్, ప్రధాన కార్యదర్శి పర్యాటక, సంస్కృతి, పురావస్తు, క్రీడలు మరియు దేవాదాయ శాఖ, తెలంగాణ ప్రభుత్వం, కే. నిఖిల, ఐఏఎస్, డైరెక్టర్ ఆఫ్ టూరిజం, డా.రఘు చలిగంటి (ప్రెసిడెంట్ తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ జర్మనీ ఇ.వి.) రమణ బోయిన్పల్లి (వైస్ ప్రెసిడెంట్ టీ ఏ జి ఇ వీ) మెగానా సెగ్మ్, నరేష్ తౌతం (సాంస్కృతిక విభాగం,) యోగానంద్ నమేపల్లి (సోషల్ మీడియా విభాగం) తదితరులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ విధానాలతో
# అభివృద్ధి వెనక్కి

హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకారం కోరుతూనే ఉంటా
రాజీవ్ రహదానరి ఎలివేటెడ్ కారిడార్‌కు సిఎం శంకుస్థాపన
ఉత్తర తెలంగాణ ముఖచిత్రం మారుతుందని వెల్లడి



(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)
పదేళ్ల బీఆర్ఎస్ దిక్కుమాలిన విధానాలతో ప్రజలు నష్టపోయారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజల అవసరాన్ని మర్చిపోయి గత కేసీఆర్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో గిల్లికజ్జాలు పెట్టుకుందని అన్నారు. దీంతో రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టును పక్కన పెట్టిందని మండిపడ్డారు. గురువారం నాడు సికింద్రాబాద్ అల్వాల్ టిమ్స్ సమీపంలో రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. రాజీవ్ రహదారి ఎలివేటేడ్ కారిడార్ పూర్తయితే మేడ్చల్, కుత్బుల్లాపూర్, కరీంనగర్, ఆదిలాబాద్ ప్రయాణం సులభతరం అవుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణతో ఈ ప్రాజెక్టు ఆలస్యమైందని చెప్పారు. తాము అధికారంలోకి రాగానే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరించామని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసి ఈ ప్రాజెక్టు అవసరాన్ని వివరించామని చెప్పారు. భూముల కేటాయింపు, చాంద్రాయణగుట్ట రక్షణ శాఖ భూముల లీజ్ రెన్యూవల్ చేయకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం జాప్యం చేసిందని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే తక్షణమే తాము అధికారులతో సమీక్షించి రక్షణ శాఖకు భూములు అప్పగించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎలివేటేడ్ కారిడార్ పూర్తయితే మేడ్చల్ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించడంతో కేంద్రం కూడా తమకు సహకరించిందని వివరించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్‌లో ఏదైనా ఒక శాశ్వత అభివృద్ధి

మిగతా 2లో..

## సవాల్ విసిరితే.. దేనికైనా సిద్ధమే

చైనాకు గట్టి హెచ్చరిక చేసిన రాజ్‌నాథ్ సింగ్



వివరాలు 2లో..

## తెలంగాణలో అనుకూలంగా వాతావరణం

17సీట్లు గెల్చుకునేలా సన్నద్ధం కావాలి
పార్టీ శ్రేణులతో బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి



(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)
పార్లమెంట్ ఎన్నికల కోసం పార్టీ యంత్రాంగం సిద్ధం కావాలని బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణలో బీజేపీకి మంచి వాతావరణం ఉందన్నారు. అనుకూల వాతావరణాన్ని బీజేపీకి మరింత సానుకూలంగా మార్చుకోవాలని కిషన్ రెడ్డి తెలిపారు. బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. పెండింగ్ స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై చర్చ నిర్వహిస్తున్నారు. ఈనెల 12న అమిత్ షా పర్యటనపై సైతం సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని మోదీ అదిలాబాద్, సంగారెడ్డి సభలు విజయవంతం అయ్యాయన్నారు. పార్టీ బలహీనంగా ఉన్న ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో కూడా విజయ సంకల్పయాత్ర విజయవంతమైందన్నారు. పార్టీ జెండా మీదనే యాత్ర నిర్వహించామని తెలిపారు. బీజేపీపై కాంగ్రెస్, బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పి కొట్టాలన్నారు. బీజేపీను దెబ్బ తీయాలని కుట్ర చేస్తున్నారని.. 17స్థానాల్లో విజయం సాధించే విధంగా ఎన్నికల నిర్వహణ ఉండాలని కిషన్ రెడ్డి కోరారు.

## మానవ బాంబులు
# నీ పక్కనే ఉన్నాయ్
## వారే నిన్ను ఖతం చేస్తారు జాగ్రత్త



రేవంత్ వ్యాఖ్యలు నీచంగా ఉన్నాయి
కాళేశ్రం రిపేర్ చేయకుండా డ్రామాలు
కరీంనగర్ బిఆర్ఎస్ సభలో కెటిఆర్ విమర్శలు

(ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్)
మానవ బాంబులు ఎక్కడో లేరు.. రేవంత్ రెడ్డి పక్కనే ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఖమ్మం, నల్లగొండ మానవ బాంబులే రేవంత్‌ను ఖతం చేస్తారని కేటీఆర్ పేర్కొన్నారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగిం చారు. నిన్న గాక మొన్న మోదీ తెలంగాణకు వచ్చారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు మరోచోట పర్యటించి, ఒకట్రెండు కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి వెళ్లిపోయారు. ఆ సందర్భంగా రేవంత్ మాట్లాడిన మాటలు, నిన్న కూడా పాలమూరులో మాట్లాడిన మాటలు వినే ఉంటారు. మూడు నెలలుగా ఆయన మాటలు గమనిస్తూనే ఉన్నారు. ఆవేశంతో ఊగిపోతూ నోటికొచ్చిన మాటలు మాట్లాడుతున్నారు. అధికారంలో ఉండి ఫ్రస్టేషన్‌కు గురవుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు.నేను జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నా. పిచ్చిపచ్చిగా మాట్లాడితే.. గొంతు కొస్తా.. కడుపు చింపుతా.. మీ పేగులు మెడల వేసుకొని

మిగతా 2లో..

## కేంద్రమంత్రి జోషితో భట్టి భేటీ

తాడిచర్ల బొగ్గు గనుల అనుమతులపై చర్చ



(ప్రజాతీర్పు ప్రతినిధి, న్యూఢిల్లీ)
ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర బొగ్గు గనుల మంత్రి ప్రహ్లాద్ జోషిని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమర్క కలిశారు. కేంద్ర అనుమతి లేక ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో తాడేపల్లి సెకండ్ బ్లాక్ అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తాడిచర్ల-2 కోల్ బ్లాక్ కి అప్రూవల్‌పై కేంద్రం సానుకూలంగా స్పందించడం శుభవార్త అన్నారు డిప్యూటీ సీఎం. తాడిచెర్ల రెండో బ్లాక్‌లో 5 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి అవకాశం వుందన్నారు భట్టి విక్రమార్క. సింగరేణికి, రాష్టాన్రికి ఇది ప్రయోజనమన్నారు. ఒడిషాలోని నైని కోల్

మిగతా 2లో..






## కేంద్రమంత్రి జోషితో భట్టి భేటీ

(మొదటి పేజీ తరువాయి)...

బ్లాక్‌లో తెలంగాణకు కేటాయింపులు చేసినప్పటికి అందుకు సంబంధించి ఆపరేషన్స్ ఇంకా మొదలు కాలేదు. ఆ విషయంలో కూడా కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి సానుకూలంగా స్పందించారన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. అటు కేంద్ర విద్యుత్ మంత్రి ఆర్కే సింగ్‌తోనూ సమావేశమయ్యారు భట్టి విక్రమార్క. గ్రీన్ పవర్ సహా ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంపై చర్చించారు. పేదల ఇళ్లకు సోలార్ కరెంట్ అందించేలా కేంద్రం ఇచ్చే సబ్సిడీ కి అదనంగా మరింత ఖర్చును భరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పథకాన్ని కేంద్రమంత్రికి వివరించారు భట్టివిక్రమార్క. అభినందడంతో పాటు తప్పక చేయూతనిస్తామని ఆర్కేసింగ్ సానుకూలంగా స్పందించారన్నారు. తెలంగాణకు ఎంతో ప్రయోజనం కల్గించే రెండు ముఖ్య అంశాలపై కేంద్రం సానుకూలంగా స్పందించడంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు .

## సవాల్ విసిరితే.. దేనికైనా సిద్ధమే

(మొదటి పేజీ తరువాయి)...

భారత్– చైనా సరిహద్దు వివాదం నేపథ్యంలో చైనాకు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. భారత్ ఇప్పటి వరకు ఏ దేశంపై దాడి చేయలేదని తెలిపిన కేంద్ర మంత్రి.. ఏ ప్రాంతాన్ని కూడా ఆక్రమించుకోలేదని పేర్కొన్నారు. అదే ఒకవేళ ఏ దేశమైన భారత్‌కు సవాల్ విసిరితే.. తాము ధీటైన సమాధానం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. చైనా సరిహద్దులో కొంతకాలంగా ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో రక్షణమంత్రి ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ మేరకు ఓ జాతీయ మీడియా నిర్వహించిన 'డిఫెన్స్ సమ్మిట్'లో గురువారం రాజ్‌నాథ్ సింగ్ పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్ల కాలంలో భారత రక్షణ రంగంలో చోటు చేసుకున్న మార్పులను, అభివృద్ధి వంటి అంశాలపై సైతం చర్చించారు. భూమి, గగనతలం, సముద్రం నుంచి ఎవరైనా భారత్‌పై దాడికి దిగితే తమ బలగాలు ధీటుగా బదులిస్తాయని హెచ్చరించారు. తాము ఏ దేశంపైనా దాడి చేయలేదని.. ఎవరి భూభాగాన్ని అంగుళం కూడా ఆక్రమించలేదన్నారు. కానీ, ఎవరైనా తమపై కన్నెత్తి చూస్తే, తప్పించుకునే పరిస్థితి లేదన్నారు. భారత్‌పై దాడి చేసేందుకు ప్రయత్నిస్తే తగిన సమాధానం చెప్పగలిగే స్థితిలో ఉన్నామని చెప్పారు. 2014లో కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, రక్షణ రంగానికి తాము ప్రాధాన్యత పెంచామని కేంద్రమంత్రి తెలిపారు. ముఖ్యంగా రక్షణ రంగంలో ఆత్మనిర్భరతను ప్రోత్సహించామని, స్వదేశీ ఉత్పత్తితోపాటు రక్షణ పరికరాల ఎగుమతి, సైనిక ఆధునికీకరణపై దృష్టి సారించామని చెప్పారు. దీని వల్ల భారతదేశ రక్షణ వ్యవస్థ మరింత పటిష్టమైందని పేర్కొన్నారు.

## బిజెపి తీర్థం పుచ్చుకున్న కరెణాకరన్ కుమార్తె

### జవదేకర్ సమక్షంలో పార్టీలో చేరిక

(ప్రజాతీర్పు ప్రతినిధి, న్యూఢిల్లీ)




సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేరళలో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. కాంగ్రెస్ ముఖ్య నాయకురాలు పద్మజా వేణుగోపాల్ భాజపాలో చేరారు. ఈమె కాంగ్రెస్ దివంగత నేత, మాజీ సీఎం కె.కరుణాకరన్ కుమార్తె. దిల్లీలో కేంద్ర మాజీ మంత్రి ప్రకాశ్ జావడేకర్ సమక్షంలో పద్మజా వేణుగోపాల్ భాజపా తీర్థం పుచ్చుకొని కాషాయ కండువాను కప్పుకొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో త్రిసూర్ నుంచి పోటీచేసి ఓటమిపాలైన ఆమె.. కాంగ్రెస్ పార్టీ తనను పక్కన పెట్టిందన్న అసంతృప్తి నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మరోవైపు, పద్మజా వేణుగోపాల్ భాజపాలో చేరతారంటూ ఊహాగానాలు చెలరేగగా.. అవన్నీ జోక్ అంటూ ఇటీవలే ఆమె ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టారు. ఆ తర్వాత దాన్ని తొలగించారు. ఆమె భాజపాలో చేరతారంటూ వచ్చిన వార్తలపై పద్మజ సోదరుడు, కాంగ్రెస్ ఎంపీ మురళీధరన్ స్పందించారు. ఆమె భాజపాలో చేరాలని నిర్ణయించుకుంటే అది ద్రోహమే అవుతుందని, ఆమెను చేర్చుకోవడం వల్ల ఆ పార్టీకి ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. తన తండ్రి మత రాజకీయాల విషయంలో ఎన్నడూ రాజీ పడలేదని, ఆయన కుటుంబానికి చెందిన వ్యక్తి ఆ పార్టీలో చేరితే అది విచారకర పరిణామమని వ్యాఖ్యానించారు.

## ధరణి సమస్యలకు ప్రత్యేక ప్రాధాన్యత

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

'ధరణి' సమస్యలు పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం ఎంతో హడావిడిగా ఎలాంటి అధ్యయనం చేయకుండా ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చిందని ఆక్షేపించారు. 2,46,536 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా.. వాటి పరిష్కారం కోసం ఈ నెల 1 నుంచి తహసీల్దార్ స్థాయిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్ స్థాయిలో 76,382 దరఖాస్తులు పరిష్కరించినట్లు వెల్లడించారు. ఈ మేరకు మంత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. రోజుకు 15 వేలకు పైగా దరఖాస్తులు పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా పెండింగ్ మ్యూటేషన్ సంబంధించి 15,070 దరఖాస్తుల్లో 5,471 వరకు పరిష్కరించామని వివరించారు. కోర్టు కేసులకు సంబంధించి 27,672 దరఖాస్తుల్లో 9,883 వరకు పరిష్కరించామన్నారు. ఇప్పటివరకు జరిగిన స్పెషల్ డ్రైవ్ ప్రక్రియలో రెవెన్యూ యంత్రాంగం క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేసి సమస్యలను పరిష్కరించడం పట్ల మంత్రి అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లోనూ ఇదే స్ఫూర్తి కొనసాగించాలని ఆకాంక్షించారు.

# బీఆర్ఎస్ విధానాలతో అభివృద్ధి వెనక్కి

(మొదటి పేజీ తరువాయి)...



పనిని చేశారా? అని ప్రశ్నించారు. ఉత్తర తెలంగాణ అభివృద్ధి చెందాలంటే ఎలివేటేడ్ కారిడార్ పూర్తవ్వాలని అన్నారు. ప్రజల అవసరాల కోసమే ఒక మెట్టు దిగానని.. రాజకీయాల కోసం కాదని చెప్పారు. ఈ నగరంలో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది కాంగ్రెస్ పాలనలోనే అని తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గంజాయి, డ్రగ్స్, పబ్బులు తప్ప ఏం అభివృద్ధి చేశారని నిలదీశారు. ఈ ఎలివేటేడ్ కారిడార్ ఉత్తర తెలంగాణ అభివృద్ధికి ముఖద్వారంగా నిలుస్తుందని తెలిపారు. అభివృద్ధి కోసం భవిష్యత్‌లోనూ కేంద్రాన్ని అడుగుతూనే ఉంటామని.. కేంద్రం సహకరించకపోతే కొట్లాడుతామని అన్నారు. ఈ నగరాన్ని అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రాజకీయాలని.. ఎన్నికలు ముగిశాక అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కంటోన్మెంట్ ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేస్తామని తెలిపారు. తమ పోరాటం ఫలించిందని మాజీమంత్రి కేటీఆర్ అంటున్నారు... ఆయన ఏం పోరాటం చేశారని ప్రశ్నించారు. ట్విట్టర్‌లో వ్యంగ్యంగా పోస్టులు పెట్టుడు తప్పితే ఆయన చేసిందేమి లేదని ధ్వజమెత్తారు. తాము కేంద్రం నుంచి అనుమతులు తీసుకొస్తే కేటీఆర్ పోరాటం చేశారని చెప్పుకుం టున్నారని విరుచుకుపడ్డారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం ఇందిరా పార్కు వద్ద కేటీఆర్ ఆమరణ దీక్ష చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అభివృద్ధి కోసం భవిష్యత్ లోనూ కేంద్రం సహకారాన్ని కోరుతూనే ఉంటామని.. కేంద్రం సహకరించకపోతే కొట్లాడుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. 11.3 కిలో మీటర్లు పొడవున 6 లేన్లతో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపట్టనున్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం ఇందిరా పార్కు
వద్ద కేటీఆర్ ఆమరణ దీక్ష చేయాలన్నారు. కేటీఆర్ చచ్చుడో అభివృద్ధికి నిధులు వచ్చుడో తేలే వరకు దీక్ష చేయాలని.. ఆయన దీక్షకు దిగితే మా కార్యకర్తలే కెటిఆర్ ను కంచె వేసి కాపాడుతారని సీఎం రేవంత్ అన్నారు. అంతకుముందు నగరంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ ప్రభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..చదువుకుంటేనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. చదువు మీద పెట్టేది ఖర్చు కాదు.. పెట్టబడి అని చెప్పారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఆకునూరి మురళి లాంటి వారికి చదువుకుంటేనే గుర్తింపు, గౌరవం వచ్చాయన్నారు.కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు.. ఒకసారి దొరల చేతిలో ఉంటే.. ఒకసారి దళితుల చేతుల్లో ఉంటుందన్నారు. దొరలకు ఇష్టం ఉన్నా లేకున్నా అసెంబ్లీలో గడ్డం ప్రసాద్ ను అధ్యక్షా అని పిలవాల్సిందేనన్నారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ ప్రభుత్వం, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో... డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ ప్రారంభోత్సవంలో రేవంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన. .దేశంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఎన్నో సంస్కరణలకు కృషి చేశారని తెలిపారు. రాజకీయాల్లో ఉన్నంత కాలం ఆయన గాంధీ కుటుంబంతో, కాంగ్రెస్ పార్టీతో కొనసాగారని చెప్పారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి మా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గతంలో రెసిడెన్షియల్ స్కూల్స్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు విడివిడిగా ఉండేవని తెలిపారు రేవంత్. దళితులు, గిరిజనులు, బీసీ మైనార్టీలందరికీ ఒకేచోట ఇందిరమ్మ ఇండ్లు కేటాయించేలా అధికారులను ఆదేశించామన్నారు. ప్రతీ నియోజకవర్గంలో ఒకే క్యాంపస్ లో గురుకులాలన్నీ ఉండేలా ఏర్పాటు చేసి కులాల మధ్య అంతరాలు చెరిపేస్తామన్నారు. పైలట్ ప్రాజెక్టుగా కొడంగల్ లో శంకుస్థాపన చేశామన్నారు. చదువును ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దు.. చదువే లక్ష్యంగా పెట్టుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని రేవంత్ రెడ్డి చెప్పారు.

# మానవ బాంబులు నీ పక్కనే ఉన్నాయ్

(మొదటి పేజీ తరువాయి)...

తిరుగుతా.. మా ప్రభుత్వాన్ని ఏమన్న జేస్తే మానవ బాంబులైతాం అని రేవంత్ అంటున్నారు. ఆయన మాటలు వింటుంటే చాలా విచిత్రంగా అనిపిస్తుంది. జేబుల్లో కత్తెర్లు పెట్టుకుని.. జేబు దొంగలు తిరుగుతరు. కానీ ఆయన జేబుల కత్తెర్లు పెట్టుకుని తిరగడం ఏంటో అర్థం కావడం లేదు. అలాంటోడు మన ముఖ్యమంత్రి అని కేటీఆర్ విమర్శించారు. గతంలోనూ సెక్రటేరియట్‌లో మాట్లాడుతూ.. ఇక్కడ లంకె బిందెలు ఉన్నాయనుకొని వచ్చాను అని రేవంత్ అన్నారు. లంకె బిందెల కోసం ఎవరు తిరుగుతారు. ఈ లంకె బిందెల కథ, జేబుల కత్తెర్ల కథ అర్థం కావడం లేదు. నీ పక్కనే నల్లగొండ బాంబు, ఖమ్మం మానవ బాంబులు ఉన్నాయి. వాళ్లే నిన్ను ఖతం చేస్తారు. మేం ఏం చేయం. నీవు ఐదేండ్లు ఉండాలి.. నీవు ఇచ్చిన 420 హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజలకు కూడా తెలియాలి ఎవరు గాడిదనో.. ఎవరు గుర్రమో.. రేవంత్ పాలన చూసిన తర్వాతనే మన నాయకుడు కేసీఆర్ గొప్పతనం, ఆ విలువ ఏందో తెలుస్తది. బీపీ పెంచుకుని ఆగమాగం కాకు.. బీపీ గోలి వేసుకుని హాయిగా కూర్చో అని రేవంత్‌కు సూచించారు. నీకు ప్రమాదం కాంగ్రెస్ నాయకులతోనే. హామీలు అమలు చేయకపోతే వెంబడపడుతాం.. వదిలిపెట్టే ప్రసక్తే లేదని కేటీఆర్ తేల్చిచెప్పారు. ఇకపోతే నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కాలం మంచిగా కాలేదు.. కరువు వస్తున్నది.. అందరం కలిసి ఎదుర్కొందాం అంటున్నాడు. ఇది కాలం తెచ్చిన కరువు కానేకాదు.. ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు అని కేటీఆర్ తేల్చిచెప్పారు.
తెలంగాణలోని భౌగోళిక, వాతావరణ పరిస్థితులు, రైతుల దుస్థితి పట్ల కేసీఆర్‌కు పూర్తిస్థాయి అవగాహన ఉంది. కాబట్టే రైతులకు నీళ్లు ఇవ్వాలనే సంకల్పంతో పని చేశారు. గతంలో ఎన్నో ఏండ్లు వరుస కరువు చూశాం. కేసీఆర్ ముందు చూపుతోనే ఆ కరువు మీద సంధించిన బ్రహ్మాస్త్రమే






కాళేశ్వరం ప్రాజెక్టు. ఇవాళ కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డలో రిపేర్లు చేసి ఉంటే చొప్పదండి, హుజురాబాద్, కరీంనగర్, మానకొండూరులో ఎండుతున్న పంటలకు ఆ నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుండే. ఈ సన్నాసి రేవంత్ రెడ్డికి మేడిగడ్డ, కాళేశ్వరం, మల్లన్నసాగర్ అంటే ఎంటో తెల్వదు. చెరువులు నింపుడు తెల్వదు. రైతుల పంటలు కాపాడుడు అంతకంటే తెల్వదు. అందుకే ఇది కాలం తెచ్చిన కరువు కానేకాదు.. కాళేశ్వరం ప్రాజెక్టు ఉన్న తర్వాత కూడా కాంగ్రెస్ తెచ్చిన కరువు అని ఊరురా చెప్పాలి. ఇదే టైంలో కేసీఆర్ ఉండి ఉంటే లేటైనా నీళ్లు తెచ్చి పంటలు కాపాడుతుండే. కేసీఆర్‌ను బద్నాం చేయాలనే ఉద్దేశంతోనే ఎల్ఎండీని ఖాళీ చేస్తున్నారు. భవిష్యత్‌లో కరీంనగర్‌లో కూడా గొంతు ఎండుతది.. డైలీ వాటర్ సప్లయి బంద్ అయితది. కేసీఆర్‌ను బద్నాం చేయడానికి ఇంత చిల్లర రాజకీయం సరికాదు అని కేటీఆర్ మండిపడ్డారు. గతంలో టీడీపీని ముంచిండు.. ఇప్పుడు కాంగ్రెస్‌ను కూడా ముంచేటట్టు ఉన్నారని ముస్లిం సోదరులు భావిస్తున్నారు. మోదీని రేవంత్ పొగడ్తలతో ముంచెత్తారు. ఆత్మగౌరవం కలిగిన ఏ తెలంగాణ బిడ్డ మాట్లాడని, ఒప్పుకొని మాటలు రేవంత్ మాట్లాడారు. రైతుబంధును కాపీ కొట్టి పీఎం కిసాన్ అని పెట్టుకున్నారు. మిషన్ భగీరథను చూసి హర్ ఘర్ జల్, మిషన్ కాకతీయను చూసి అమృత్ సరోవర్ అని పెట్టుకున్నారు. అలా అన్ని రంగాల్లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా మారింది. అలాంటి తెలంగాణ మోడల్‌ను కించపరుస్తూ.. గుజరాత్ మోడల్‌ను చేస్తాం ఈ రాష్ట్రాన్ని అని రేవంత్ మాట్లాడుతున్నారు. అదానీని పొట్టుపొట్టు తిడుతాడు రాహుల్. నువ్వేమో అదానీతో ఆలయబలయ్ చేసుకుంటావ్. దిక్కుమాలిన పనులు చేసిన రేవంత్ ప్రభుత్వం.. 90 రోజుల్లోనే ప్రజాభిమానాన్ని కోల్పోయి ప్రజల్లో పలచన అయింది అని కేటీఆర్ పేర్కొన్నారు.

# రేవంత్ వ్యాఖ్యలపై కోర్టులు సుమోటో కేసు పెట్టాలి

### రేవంత్ పాలమూరు ఐడెంటిటీ కోసం తాపత్రయం
### పాలమూరు-రంగారెడ్డిపై ఆర్తిలేని రేవంత్
### మీడియా సమావేశంలో మాజీమంత్రి సింగిరెడ్డి

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)



పాలమూరు సభలో రేవంత్ వ్యాఖ్యలను హైకోర్టు, సుప్రీం కోర్టులు సుమొటోగా స్వీకరించి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నేతలు కోరారు. పదే పదే పాలమూరు బిడ్డను అని ఐడింటిటీ క్రైసిస్ కోసం రేవంత్ తాపత్రయపడుతున్నాడని అన్నారు. పాలమూరు బహిరంగసభలో రేవంత్ వ్యాఖ్యలపై తెలంగాణ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్, మాజీ కార్పోరేషన్ ఛైర్మన్ నాగేందర్ గౌడ్ తదితరులు డిమాండ్ చేశారు. అసలు పాలమూరు వలసలు, ఆకలిచావులు, ఆత్మహత్యలపై రేవంత్ కు ఉన్న ఆర్తి ఏంటి? పాలమూరు మీద ప్రేమ ఉంటే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి మోడీ సభలో జాతీయహోదా కావాలని ఎందుకు అడగలేదు? రేవంత్ ది ఉన్మాద భాష .. దీనిని ప్రజలు గమనిస్తున్నారు. రాజ్యాంగబద్ధ ప్రమాణం చేసి నేరపూరిత భాష మాట్లాడడం విధ్వంసం, అరాచకత్వం, టెర్రరిజం ప్రోత్సహించేలా ఉన్నది. రాజకీయ పరిశీలకులు, మేధావులు అసహ్యించుకునేలా రేవంత్ మాటలు ఉన్నాయి. పద్ధతి కాదు అని ఎన్నిసార్లు చెప్పినా రేవంత్ పదే పదే నేను అలాగే చేస్తా అంటున్నాడు. బొందపెడ్తం, పండబెట్టి తొక్కుతాం, పేగులు మెడల వేసుకుంటాం అనేవి ఏం మాటలు. త్యాగాల తెలంగాణలో ప్రజలు స్వేచ్ఛగా మలిగేలా కేసీఆర్ పదేళ్లు పాలించారు. కేసీఆర్ మీద, ప్రభుత్వం మీద తాహతు లేనివాళ్లు, అనామకులు, స్థాయి లేని వాళ్లు అవాకులు, చెవాకులు పేలినా ప్రభుత్వం, పార్టీ శ్రేణులు హుందాగా వ్యవహరించారు. తన పక్కన ఉన్న వారితోనే ముప్పు అని రేవంత్ భావిస్తున్నట్లుంది .. కేసీఆర్ పేరుతో వారిని తిడుతున్నట్లుంది. విధాన పరమైన అంశాలు మాట్లాడకుండా వ్యక్తిగత దూషణలు చేస్తున్నారు. కాంగ్రెస్ గురించి గతంలో రేవంత్ మాట్లాడిన వీడియోలు ఆన్ లైన్ లో ఉన్నాయి. కాంగ్రెస్ పాలనలో సర్వం నష్టపోయిన పాలమూరుకు సాగునీళ్లు, ఐదు మెడికల్, ఒక ఫిషరీస్ కాలేజీలు ఇచ్చింది కేసీఆర్. రైతుబంధు, సాగునీళ్లు ఇచ్చిన కేసీఆర్ ను దుర్మార్గుడు అని నువ్వు అంటే ప్రజలు ఒప్పుకుంటారా? గత ఏడాది 14 శాతం అధిక వర్షపాతం వచ్చినట్లు ఐఎండీ రిపోర్టు ఇచ్చింది. మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాకు ప్రణాళికబద్ధంగా పనిచేసి ప్రజలకు నీళ్లు అందించాం. కరంటు, రవాణా, ట్రాఫిక్ అన్ని రంగాల్లో నిస్తేజం నెలకొన్నది .. ప్రభుత్వానికి ఒక ప్రణాళిక, ముందుచూపు లేదు. కాంగ్రెస్ పార్టీకి ఉన్న పార్లమెంటు స్థానాలు కేవలం 55 మాత్రమే .. ఈసారి అవి అయినా ఉంటాయో ? ఒకటి రెండు మీద పెరుగుతాయో. రాహుల్ దేశమంతా తిరుగుతున్నాడు .. కాంగ్రెస్ చిన్న సైజు ప్రాంతీయపార్టీ. తెలంగాణలో అధికారం వస్తే ఇక దేశమంతా అధికారం అన్నట్లు రేవంత్ భావిస్తున్నాడు. ప్రజలకు మేలు జరగాలని కేంద్రంతో సఖ్యతగానే ఉన్నాం .. అనేక అంశాల్లో మద్దతు ఇచ్చాం. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, విభజన హామీలు, కృష్ణా జలాల పంపిణీ కోసం అనేక సార్లు కేసీఆర్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర సహకారం అందదు అని తెలుసుకున్నాక దూరంగా ఉన్నాం. రేవంత్ కు మోదీ పెద్దన్న అయితే రాహుల్ ఏం కావాలి? నెలలో ఎన్నికలు పెట్టుకుని మోడీ సహకారం అడగడం అంతర్లీనంగా రేవంత్ ఆలోచన తెలుస్తున్నది. కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలకు నియామకపత్రాలు ఇచ్చి మేము 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం అని చెప్పడం మందికి పుట్టిన బిడ్డ మా బిడ్డ అని చెప్పుకోవడమే. 48 గంటల్లో గ్రూప్ 2,3 పోస్టులు పెంచకుంటే ఆమరణ దీక్ష చేస్తామని నిరుద్యోగులు చెబుతున్నారు. కేసీఆర్ విధ్వంసం చేశారు అని చెప్పడానికి సిగ్గుండాలి. 90 శాతం పూర్తయిన పాలమూరు రంగారెడ్డి పథకం కానరావడం లేదా? పాలమూరులో ఇంటింటికి తాగునీళ్లు ఇవ్వడం విధ్వంసమా? 11 లక్షల ఎకరాలకు సాగునీళ్లు ఇవ్వడం విధ్వంసమా? పండిన పంటలు, ప్రభుత్వ కొనుగోళ్లు అబద్ధమా? కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పచెప్పినందుకు రేవంత్, కాంగ్రెస్ పాలమూరు ప్రజలకు క్షమాపణ చెప్పాలి. గతంలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి ప్రజలకు నీళ్లిచ్చాం తప్పితే గత ప్రభుత్వం మీద నిందలు వేసి పక్కన పెట్టలేదు. మాట్లాడే ముందు జాగ్రత్తగా మాట్లాడాలి .. హుందాతనం అలవర్చుకోవాలి. కాంగ్రెస్, బీజేపీల ఉమ్మడి శత్రువు కేసీఆర్ .. ఆ రెండు జాతీయ పార్టీలు ఒకరిని ఒకరు విమర్శించుకోరు. సంస్కారహీనంగా, అమానవీయంగా నెహ్రూ, అతని కుటుంబాన్ని బీజేపీ విమర్శిస్తుంటే కాంగ్రెస్ నేతలు కళ్లప్పగించి చూస్తున్నారు. రాహుల్ మీద వ్యాఖ్యలను ఖండించింది ఒక్క కేసీఆర్ గారు .. అదే కేసీఆర్ గొప్పతనం. అనేక ఎన్నికల్లో కాంగ్రెస్ బీజేపీకి అనుకూలంగా పనిచేసింది .. రాష్ట్ర కాంగ్రెస్ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీకి సహకరించే ధోరణిలో ఉన్నది. రాష్ట్ర కాంగ్రెస్ లో ఎవరి కూటములు, ఎవరి ప్రయోజనాలు, ఆలోచనలు వారికి ఉన్నాయి. ఇప్పటికైనా హుందాగా మాట్లాడాలి. లేకుంటే జరగబోయే పరిణామాలకు వారిదే బాధ్యత' అని బీఆర్ఎస్ నేతలు అన్నారు.

## వర్షపాతంపై సిఎం రేవంత్ తప్పుడు సమాచారం

### గతేడాది 14శాతం అత్యధిక వర్షపాతం
### లోటు వర్షపాతం పేరుతో అబద్ధాలు: కెటిఆర్

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

తెలంగాణలో వర్షపాతం నమోదుపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. వర్షపాతంపై ముఖ్యమంత్రివి అబద్ధాలని చెప్పారు. భారత వాతావరణ శాఖ లెక్కల ప్రకారం 2023–24 సంవత్సరానికి సాధారణం కంటే 14 శాతం ఎక్కువ వర్షపాతం రాష్ట్రంలో నమోదైందని తెలిపారు. నీటి సమస్యలు తీర్చే సామర్థ్యం లేక.. లోటు వర్షపాతమంటూ మాట్లాడటం విడ్డూరంగా ఉందంటూ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. అబద్దాలు, అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు సత్యదూరమైన మాట్లాడటం పట్ల తెలంగాణ సమాజం అసహ్యించుకుంటున్నదని తెలిపారు. రైతు సమస్యల పరిష్కారంపై రేవంత్ వ్యాఖ్యలు ప్రభుత్వ చేతగాని తనానికి నిదర్శనమని విమర్శించారు.లెక్కల ప్రకారం 2023–24 సంవత్సరానికి సాధారణానికంటే 14శాతం ఎక్కువ వర్షపాతం తెలంగాణలో నమోదు అయ్యింది. నీటి సమస్యలని తీర్చే చేవలేక, చేతకాక .. లోటు వర్షపాతం అని మాట్లాడడం విడ్డూరం అన్నారు. అబద్దాలు, అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు సత్యదూరపు మాటలు మాట్లాడుతోంది. అధికారంలోకి వచ్చిన తరువాత వారి ప్రవర్తన చూసి తెలంగాణ ప్రజలు అసహ్యించుకొంటున్నారు. రైతు సమస్యలు తీర్చడం మాట అటుంచి, తెలంగాణ రైతాంగానికి మూడు నెలల్లోనే కాంగ్రెస్ చేతగానితనం పూర్తిగా అర్థమయ్యిందని పేర్కొన్నారు.

## చెరువు శిఖంలో మల్లారెడ్డి అల్లుడి కాలేజీ

### దుండిగల్‌లో కూల్చివేసిన అధికారులు




(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

మాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కళాశాలకు చెందిన భవనాలను అధికారులు కూల్చివేశారు. హైదరాబాద్ శివారు దుండిగల్‌లోని చిన్న దామరచెరువు ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్‌లో రాజశేఖర్‌రెడ్డికి చెందిన ఏరోనాటికల్, ఎంఎల్ఆర్ఐటీఎం కళాశాలలకు సంబంధించిన రెండు శాశ్వత భవనాలు, 6 తాత్కాలిక షెడ్ల కూల్చివేతలు ప్రారంభించారు. మొత్తం 8.24 ఎకరాల చెరువు (ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్) ఆక్రమించి పార్కింగ్ కోసం రోడ్లు, భవనాలు నిర్మించినట్లు నీటిపారుదల శాఖ, రెవెన్యూ అధికారులు గతంలో గుర్తించారు. ఈ మేరకు వారం క్రితం యాజమాన్యానికి నోటీసులిచ్చారు. తాజాగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నీటిపారుదల, రెవెన్యూ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో కూల్చివేతలు చేపట్టారు. దీన్ని అడ్డుకునేందుకు కొంత మంది విద్యార్థులు, కళాశాల సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. వారికి అధికారులు సర్దిచెబుతున్నారు.

# పాలమూరు వెనకబాటుకు కాంగ్రెస్,టిడిపిలే కారణం

**చంద్రబాబు పాపాలు, కాంగ్రెస్ లోపాలే శాపాలు**

**పెండింగ్ ప్రాజెక్టులను**

**రన్నింగ్ ప్రాజెక్టులు చేసిన కెసిఆర్**

**రేవంత్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే హరీష్ రావు**



(ప్రజాతీర్పు ప్రతినిధి, సంగారెడ్డి)
మహబూబ్‌నగర్ వెనుకబాటుతనానికి నాటి టీడీపీ, కాంగ్రెస్ పాలనే కారణమని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సీఎం రేవంత్ తిట్టాల్సి వస్తే తన గురువు చంద్రబాబును తిట్టాలని, కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను నిందించాలన్నారు. చంద్రబాబు పాపాలు, కాంగ్రెస్ పార్టీ లోపాలు పాలమూరు పాలిట శాపాలుగా మారాయని విమర్శించారు. పాలమూరు వేదికగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. సంగారెడ్డిలో పార్టీ నాయకులతో కలిసి హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. పాలమూరు వలసలకు కారణం టీడీపీ, కాంగ్రెస్‌లేనన్నారు. గత పార్టీలు ప్రాజెక్టుల పేర్లు మార్చారు తప్ప పనులు పూర్తి చేయలేదని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో పాలమూరు ప్రాజెక్టులను పెండింగ్ ప్రాజెక్టులుగా మార్చారని విమర్శించారు. ఆ పెండింగ్ ప్రాజెక్టులను కేసీఆర్ రన్నింగ్ ప్రాజెక్టులు గా మార్చారని చెప్పారు. పాలమూరును పచ్చబడేలా చేసింది కేసీఆరేనని స్పష్టం చేశారు. పాలమూరుకు మళ్లీ వలసలు తిరిగొచ్చాయన్నారు. 2014కు ముందు పాలమూరు ఎలా ఉండేది.. ఇప్పుడెలా ఉందని ప్రశ్నించారు. పాలమూరును ఆనాడు చంద్రబాబు దత్తత తీసుకున్నారని, పదేండ్లు అధికారంలో ఉన్నా చంద్రబాబు పాలమూరుకు చేసిందేమీ లేదన్నారు. పాలమూరు కరువుతో కాంగ్రెస్, టీడీపీలు రాజకీయాలు చేశాయని విమర్శించారు. తాము పాలమూరు ప్రాజెక్టుకు అనుమతులు సాధించామని, కాలువలు తవ్వాలని ప్రభుత్వానికి సూచించారు. పోతిరెడ్డిపాడు నుంచి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నీళ్లు తీసుకెళ్తుంటే రేవంత్ మాట్లాడలేదని విమర్శించారు. నాడు జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా మార్చారని ఆరోపించారు. 30 ఏండ్లలో కల్వకుర్తి ఆయకట్టు కింద 13 వేల ఎకరాలకు నీళ్లిచ్చారని, బీఆర్ఎస్ హయాంలో అదే కల్వకుర్తి కింది 3 లక్షల 7 వేల ఎకరాలకు సాగునీరు అందించామని చెప్పారు. నెట్టంపాడు కింద ఆనాడు 2700 ఎకరాలకు నీరివ్వగా, మహబూబ్ నగర్ జిల్లాలో తారు 6 లక్షల 50 వేల ఎకరాలకు నీళ్లిచ్చామని తెలిపారు. కాంగ్రెస్, టీడీపీ హయాంలో పాలమూరు నుంచి ప్రజలు వలసలు వెళ్లారని, కేసీఆర్ పాలనలో వలసలు వెళ్లిన ప్రజలు పాలమూరుకు తిరిగి వచ్చారని చెప్పారు. సాగు, తాగునీరు, విద్య, వైద్య రంగాల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను ముందుకు తీసుకెళ్లామన్నారు. ఉమ్మడి పాలనలో ఒక్క మెడికల్, నర్సింగ్ కాలేజీ ఇవ్వలేదని, కానీ తాము పాలమూరు జిల్లాలో ఐదు మెడికల్ కాలేజీలు, టీచింగ్ దవాఖానలు ఇచ్చామని గుర్తుచేశారు. సీఎం రేవంత్ రెడ్డి తన పౌరుషాన్ని పాలనలో చూపెట్టాలని ఎద్దేవాచేశారు. ఇంకా ప్రతిపక్షంలో ఉన్నట్టే నోటికొచ్చినట్టు మాట్లాడొద్దని సూచించారు. కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హితవుపలికారు. కేసీఆర్ కిట్లు తెస్తే.. రేవంత్ రెడ్డి తిట్లలో పోటీ పడుతున్నారని విమర్శించారు. తన ఎత్తు గురించి కూడా రేవంత్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, తాను కూడా ఆయన ఎత్తు గురించి మాట్లాడగలనని.. కానీ తనకు విలువలు ఉన్నాయని చెప్పారు. ఎవరెంత ఎత్తు ఉన్నారో ప్రజలకు అవసరం లేదని వెల్లడించారు.

# ఉక్రియిన్‌పై క్షిపణిదాడి

**తృటిలో తప్పించుకున్న ఇరు దేశాధినేతలు**

(ప్రజాతీర్పు ప్రతినిధి, న్యూఢిల్లీ)
రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం మొదలై గత నెల నాటికి రెండు సంవత్సరాలు పూర్తయ్యింది. అయినా కూడా పలు దేశాల నేతలు ప్రయత్నాలు చేసినా కూడా ఇప్పటి వరకు ఈ దేశాల మధ్య శాంతి నెలకొనలేదు. ఇప్పటికీ యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలోనే ఉక్రేనియన్ అధ్యక్షుడు జెలెన్స్కీ, గ్రీస్ ప్రధాన మంత్రి కిరియాకోస్ను కలిసేందుకు వెళ్లిన సమయంలో మరో ఎటాక్ జరిగింది. అయితే అతని కాన్వాయ్ అతి సమీపంలోనే రష్యా క్షిపణిచే దాడి జరుగగా ఇద్దరు దేశాల నేతలు తృటిలో తప్పించుకున్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ గ్రీక్ ఎంబసీకి చేరుకున్నప్పుడు 100 మీటర్ల దూరంలో రష్యన్ క్షిపణి దాడి జరిగిందని తెలుస్తోంది. ఆ క్రమంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ స్వల్పంగా తప్పించుకున్నట్లు చెబుతున్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత జలెన్స్కీకి అతి సమీపంలో క్షిపణి దాడి జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ ఘటన చాలా నష్టాన్ని కలిగించిందని తనకు తెలుసని జెలెన్స్కీఈ ఘటన తర్వాత అన్నారు. తన దగ్గర ఇంకా అన్ని వివరాలు లేవని, కానీ చాలా మంది మరణించారని వెల్లడించారు. మనం ముందుగా మనల్ని మనం రక్షించుకోవాలని అన్నారు. దానికి ఉత్తమ మార్గం బలమైన వాయు రక్షణ వ్యవస్థను కల్గి ఉండటమేనని చెప్పారు. అంతేకాదు రష్యా ఇంతకుముందు కూడా చాలాసార్లు ఒడెస్సాను లక్ష్యంగా చేసుకుంది.

# టిడిపి-జనసేన మరో అడుగు

**17న చిలకలూరిపేటలో భారీ సభ**

**ఉమ్మడి మేనిఫెస్టో ప్రకటన చేస్తామని వెల్లడి**





(ప్రజాతీర్పు ప్రతినిధి, అమరావతి)
ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల వేడి మరింత తీవ్ర స్థాయికి వెళ్తోంది. ఇప్పటికే అభ్యర్థుల ప్రకటనతో ముందంజలో ఉన్న టీడీపీ జనసేన ఇప్పుడు మేనిఫెస్టోపై ఫోకస్ పెట్టింది. బుధవారం సమావేశమైన టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ చర్చల్లో భాగంగా మేనిఫెస్టోపై కూడా ఓ నిర్ణయానికి వచ్చారు. టీడీపీ, జనసేన కూటమి ఉమ్మడి మేనిఫెస్టో ఈనెల 17న విడుదల చేయాలని నిర్ణయంచారు. ఇరు పార్టీల అధినేతల సూచనలతో సమావేశమైన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ గురువారం ఉదయం సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు. చిలకలూరిపేటలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి అందులో ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేయాలని నిర్ణయించారు. టీడీపీ జనసేన ఉమ్మడిగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన అచ్చెన్నాయుడు...ఐదేళ్లు రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తు కోసమే టీడీపీ - జనసేన పొత్తు పెట్టుకున్నాయని వెల్లడించారు. అభ్యర్థుల ప్రకటన తర్వాత రెండు పార్టీల మధ్య తగాదాలు పెట్టాలని వైసీపీ ప్రయత్నించిందని అవి వర్కౌట్ కాలేదన్నారు. ఈ నెల 17 న చిలకలూరిపేటలో భారీ సభ నిర్వహణకు రెండు పార్టీల నిర్ణయించినట్టు తెలిపారు. ఉమ్మడి మేనిఫెస్టోతో పాటు భవిష్యత్ ప్రణాళికను అదే రోజు వివరిస్తామన్నారు. చరిత్ర సృష్టించేలా 10 లక్షల మందితో చిలకలూరిపేటలో సభ నిర్వహిస్తామని అచ్చెన్నాయుడు అన్నారు. అనంతరం మాట్లాడిన నాదెండ్ల మనోహర్... చిలకలూరిపేట సభలో అందరూ భాగస్వామ్యం కావాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. వివిధ స్థాయిల్లో కమిటీలు ఏర్పాటు చేసి సభను విజయవంతం చేస్తామన్నారు. సూపర్ 6 నినాదంతో అభివృద్ధి లక్ష్యంతో ముందుకెళ్తున్నా మమని తెలిపారు. పవన్ కళ్యాణ్ భద్రతా సిబ్బంది, జనసేన టీంలను పోలీసులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్షాలను భయపెట్టాలని ప్రయత్నం చేస్తే అది సఫలం కాదన్నారు. టీడీపీ-జనసేన ఉమ్మడి ప్రయాణం ముమ్మాటికీ రాష్ట్రం.. ప్రజలకోసమే అని నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఈనెల 17న ఇరుపార్టీలు చిలకలూరిపేటలో నిర్వహించబోయే ఉమ్మడి బహిరంగసభ నిజంగా చరిత్ర సృష్టిస్తుందన్నారు. టీడీపీ - జనసేన ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలకు జరిగే మేలు ఏమిటో ఆ సభలోనే పవన్ కల్యాణ్ ప్రకటిస్తారన్నారు. జనసైనికులు, వీరమహిళలు ఏ విధంగా సభను విజయవంతం చేయాలో ఆలోచించుకొని, ఎవరికివారు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. ప్రతి గ్రామం నుంచి ప్రజలు స్వచ్ఛందంగా సభకు తరలివచ్చేలా జనసైనికులు పట్టుదలగా పని చేయాలన్నారు.

# మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి రాజీనామా

**అనూహ్య నిర్ణయం తీసుకున్న పద్మ**



(ప్రజాతీర్పు ప్రతినిధి, అమరావతి)
ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలు చాలా వేగంగా మారుతున్నాయి. నోటిఫికేషన్ రాకుండానే ఊహించని మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ అనూహ్యంగా రాజీనామా చేశారు. అసలు ఆమె ఎందుకు రాజీనామా చేశారు. దీని వెనుకు ఉన్న రాజకీయ కారణమేంటనే చర్చ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఊపందుకుంది. జగన్‌కు అత్యంత నమ్మకమైన వైసీపీ నేతల్లో వాసిరెడ్డి పద్మ ఒకరు. అందుకే అధికారంలోకి వచ్చిన వెంటనే ఆమెను మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా చేశారు. ఆమె ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ చేయాలని భావించినప్పటికీ సమీకరణాలతో ఆమెకు టికెట్ దక్కలేదు. దీంతో ఈ పదవిని జగన్ అప్పగించారు. హిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రభుత్వంపై ఈగ వాలనీయకుండా చూసుకున్నారు. ప్రభుత్వానికి మహిళలకు మధ్య వారధిలా నిలిచారు. మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, దిశ చట్టం గురించి విస్తృతంగా ప్రచారం కల్పించారు. మహిళా కోటాలో ఈసారి వైసీపీ టికెట్ తనకు వస్తుందని చాలా బలంగా నమ్మారు వాసిరెడ్డి పద్మ. మైలవరం, జగ్గయ్యపేట రెండింటిలో ఏదో ఒక చోట నుంచి తనకు టికెట్ వస్తుందని కూడా ఆశించారు. కానీ సమీకరణాలు, ఇతర కారణాలతో ఆమెకు టికెట్ ఇవ్వలేకపోయారు. దీనిపై కాస్త నొచ్చుకున్నట్టు కూడా తెలుస్తోంది. అయితే తన రాజీనామాకు పార్టీ టికెట్‌కు సంబంధం లేదని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి వైసీపీ ప్రభుత్వం వచ్చేందుకు, జగన్‌ను రెండోసారి సీఎంగా చేసేందుకే రాజీనామా చేసినట్టు వాసిరెడ్డి పద్మ చెబుతున్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనలేమని.. అందుకే ఆ పదవికి రాజీనామా చేస్తున్నట్టు చెబుతున్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలతో మమేకం కావాలన్నా... ప్రత్యర్థులు చేస్తున్న విమర్శలకు కౌంటర్ ఇవ్వాలన్నా పార్టీ వేదికే అందుకు కరెక్ట్‌గా వాసిరెడ్డి పద్మ భావిస్తున్నారు.

# 15నుంచి ఒంటిపూట బడులు

**18 నుంచి టెన్త్ పరీక్షలు**

**ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వ విద్యాశాఖ**

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)
వేసవి తీవ్రత పెరుగుతున్నందున ఈ నెల 15 నుంచి ఒంటి పూట బడులు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మార్చి 15 నుంచి ఏప్రిల్ 23 వరకు అంటే విద్యా సంవత్సరం ముగిసే వరకు రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒంటి పూట బడులు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు బడులు నడపాలని స్పష్టం చేసింది.ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు 12:30 గంటలకు మధ్యాహ్న భోజనం పెట్టి పంపించాలని నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేసింది. పదో తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు యథావిధిగా కొనసాగుతాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. పది పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాల్లో పాఠశాలలు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 వరకు కొనసాగుతాయని వెల్లడించింది. ఏప్రిల్ మూడోవారం వరకు ఒంటిపూట బడులు కొనసాగనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని మధ్యా హ్నం 12.30 గంటలకు అందజేస్తారు. ఈ స్కూళ్లలో ముందుగా మధ్యాహ్నం భోజనం అందజేసి.. ఆ తర్వాత తరగతులు కొనసాగించనున్నారు. 10వ తరగతి పరీక్షలు ముగిసిన తర్వాత..యథావిధిగా ఉదయంపూట తరగతులు నిర్వహించనున్నారని రాష్ట్ర విద్యాశాఖ పేర్కొంది. విద్యార్థుల పరీక్షల అనంతరం వేసవి సెలవులపై ప్రకటన చేయనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. అలాగే.. తెలంగాణలో మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పదోతరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో.. విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు ప్రత్యేక తరగతులను నిర్వహించనున్నారు. పరీక్షలు ప్రారంభమైన తర్వాత పరీక్ష జరిగే కేంద్రాల్లో మధ్యాహ్నం తరగతులు నిర్వహిస్తారు. మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహిస్తారు. తెలంగాణలో పాఠశాల విద్యాశాఖ అధికారులు ప్రకటించిన షెడ్యూలు ప్రకారం మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. మార్చి 30తో ప్రధాన పరీక్షలు, ఏప్రిల్ 2తో ఒకేషనల్ పరీక్షలు ముగియనున్నాయి. మార్చి 18న ఫస్ట్ లాంగ్వేజ్, మార్చి 19న సెకండ్ లాంగ్వేజ్, మార్చి 21న థర్డ్ లాంగ్వేజ్, మార్చి 23న మ్యాథమెటిక్స్, మార్చి 26న ఫిజికల్ సైన్స్, మార్చి 28న బయలాజికల్ సైన్స్, మార్చి 30న సోషల్ స్టడీస్ పరీక్ష నిర్వహించనున్నారు. ఇక ఏప్రిల్ 1న ఓరియంటెల్ పేపర్-1, ఒకేషనల్ కోర్సులకు, ఏప్రిల్ 2న ఓరియంటెల్ పేపర్-2 పరీక్ష నిర్వహించనున్నారు.

ఆయాతేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించ నున్నారు. అయితే సైన్స్ పరీక్షకు మాత్రం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 వరకు, ఒకేషనల్ కోర్సుకు ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు పరీక్ష జరుగుతాయి. ఈ ఏడాది పదోతరగతి పరీక్షలకు దాదాపు 5.50 లక్షల మంది విద్యార్థులు హాజరుకానున్నారు.

# జమ్మికుంటలో దానాపూర్ ఎక్స్‌ప్రెస్ హాల్ట్

**రైల్వేశాఖకు కృతజ్ఞతలు తెలిపిన బండి**

(ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్)
కరీంనగర్ ప్రజలకు రైల్వే శాఖ శుభవార్త చెప్పింది. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న చిరకాల వాంఛ నెరవేర్చనుంది. సికింద్రాబాద్- దానాపూర్ ఎక్స్ ప్రెస్ రైలు (12791/92) ఈనెల 12 నుంచి జమ్మికుంటలో ఆగనుంది. ప్రతిరోజు ఉదయం 11 నుంచి 11.30 గంటల మధ్య జమ్మికుంటలో ఈ రైలు ఆగనుంది. దానాపూర్ ఎక్స్ ప్రెస్‌ను జమ్మికుంటలో ఆపేలా చర్యలు తీసుకోవాలని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు గత కొన్నేళ్లుగా కోరుతున్నారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధులపై తీవ్రమైన ఒత్తిడి తెస్తున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకున్న బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ పలుమార్లు కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. సాధ్యాసాధ్యాలపై రైల్వే శాఖ ఉన్నతాధికారులతో చర్చించారు. రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో స్వయంగా మాట్లాడారు. తప్పనిసరిగా జమ్మికుంటలో ఆగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి ఈ మేరకు చర్యలు తీసుకోవాలని రైల్వే శాఖ అధికారులను ఆదేశించారు. సికింద్రాబాద్ నుంచి దానాపూర్ వెళ్లే ఎక్స్ ప్రెస్ రైలును జమ్మికుంట స్టేషన్‌లో ఆగేలా ఏర్పాట్లు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల 25 నిమిషాలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరే దానాపూర్ ఎక్స్ ప్రెస్ ఖాజీపేట మీదుగా జమ్మికుంట చేరుకోనుంది. ఉదయం 11 నుంచి 11.30 గంటల మధ్య జమ్మికుంటలో ఈ రైలు ఆగుతుంది. అక్కడి నుంచి పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్ నగర్, బల్లార్షా, చంద్రాపూర్, నాగపూర్ మీదుగా జబల్ పూర్, సాత్నా, వారణాసి(కాశీ), బక్సర్ మీదుగా 5 రాష్ట్రాలు ప్రయాణించి దానాపూర్ చేరుకుంటుంది. జమ్మికుంటతో కలిసి మొత్తం 30 స్టేషన్లలో ఈ రైలు ఆగుతుంది. దాదాపు 34 గంటలపాటు నడిచే ఈ రైలు 1830 కి.మీలు ప్రయాణించనుంది. మహారాష్ట్రలోని నాగపూర్‌తోపాటు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాశీ వెళ్లాలనుకునే ప్రయాణీకులకు దానాపూర్ ఎక్స్ ప్రెస్ ఎంతో ఉపయోగపడనుంది. దానాపూర్ నుంచి ప్రతిరోజు మధ్యాహ్నం 12.15 గంటలకు బయలుదేరే ఈ రైలు మరుసటి రోజు రాత్రి 9.30 గంటలకు సికింద్రాబాద్ చేరుకోనుంది. ప్రయోగాత్మకంగా మాత్రమే ఈ రైలును జమ్మికుంటలో ఆపుతున్నామని, ప్రయాణీకుల రద్దీ, డిమాండ్‌ను బట్టి రెగ్యులర్‌గా నడిపేలా చర్యలు తీసుకుంటామని దక్షిణ మధ్య రైల్వే అధికారులు పేర్కొన్నారు.

# ఐదుగురు రెడ్ల కంబధమస్తాల్లో రాయలసీమ

**వైసీపీ మళ్లీ గెలిస్తే రాయలసీమ గురించి మర్చిపోవాల్సిందే**

**జనసేనలో చేరిన వైసిపి చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్**

(ప్రజాతీర్పు ప్రతినిధి, మంగళగిరి)
రాయలసీమ ఐదుగురు రెడ్డి నేతల హస్తాల్లో ఇరుక్కుపోయిందని పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ మళ్లీ గెలిస్తే రాయలసీమ గురించి మర్చిపో వచ్చున్నారు. ఎర్రచందనం దుంగలు కొట్టే వారిని ఎమ్మెల్యేలుగా నిలబెడు తున్నారని వారు గెలిస్తే ఏం చేస్తారన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ పై పవన్ కల్యాణ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇది 2009 కాదని.. 2024 అని జగన్ గుర్తు పెట్టుకోవాలన్నారు. రౌడీయిజం చేస్తామంటే కుదరదని...కాళ్లకు కాళ్లు.. కీళ్లకు కీళ్లు విరగ్గొడతామ న్నారు. ప్రజా పోరాటాలకు రాయలసీమ ప్రజలు పెద్ద ఎత్తున వస్తారు కానీ.. ఎన్నికలు వచ్చే సరికి వెనక్కి తగ్గుతా రన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్ జనసేన పార్టీలో చేరారు. ఆయనకి జనసేన కండువా కప్పి పార్టీలోకి పవన్ కళ్యాణ్ ఆహ్వానించారు. ఆరణి శ్రీనివాస్ నేతృత్వంలో జనసేనలోకి చిత్తూరుకు చెందిన పలువురు వైసీపీ నేతలు చేరారు. ఈ సందర్భంగా ఆరణి శ్రీనివాస్ మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వంలో నేను ఎన్నో అవమానాలకు గురయ్యాను అని చెప్పుకొచ్చారు. నేను వైసీపీ బాధితుణ్ని.. బలిజ సామాజిక వర్గం నుంచి నేనొక్కడ్నే ఎమ్మె ల్యేను.. కానీ నన్ను వైసీపీ అవమానించింది.. పవన్ కళ్యాణ్ ప్రజల కోసమే తపిస్తారు.. పవన్ ఒక్కో మాట.. ఒక్కో తూటా.. వైసీపీ ఎమ్మెల్యేగా ఉన్నా.. పవన్ కళ్యాణ్ విధానాలు ఆకర్షించాయని చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్ పేర్కొన్నారు.ఇవాల్టి నుంచి పవన్ కళ్యాణ్‌తో నడుస్తా అంటూ చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్ వెల్లడించారు. రాయలసీమలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తాను అని పిలుపునిచ్చారు.రాయలసీమలోనే కాదు.. గ్రేటర్ రాయల సీమలో నేను జనసైనికులతో కలిసి నడుస్తా.. జనసైనికులు ఎన్నో ఒడిదుదు కులు ఎదుర్కొంటున్నా.. పవన్ కోసం పార్టీ కోసం పని చేస్తున్నారు అని ఆయన చెప్పుకొచ్చారు. పవన్ నన్ను బావిలో దూకమంటే దూకడానికి కూడా సిద్దంగా ఉన్నాను అని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్ వెల్లడించారు. గురువారం మంగళగిరి జనసేన కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీనివాసులుకు అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యేతో పాటు మరికొంతమంది వైసీపీ కార్పొరేటర్లు జనసేనలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏపీకి దశ దిశ చూపించే సత్తా ఉన్న నేత పవన్ కళ్యాణ్ అని అన్నారు. ఇటీవలే తాను తొలిసారిగా పవన్ కళ్యాణ్‌ను కలిశా నని.. ఆయనతో మాట్లాడిన తరువాత ప్రజల కోసం పరితపించే పవన్ కనిపిం చారన్నారు. ఆయన ఒక్కో మాట నాకు తూటాలాగా కనిపించింది.. ఆయన మాటలు నా హృదయాన్ని తాకాయని అన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వం లో రాయలసీమ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అందరూ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారని.. పవన్ కళ్యాణ్ కోసం జన సైనికులు, వీరమహిళల పోరాటం చాలా గొప్పదని కొనియాడారు. మేమున్నాం అంటూ కేసులు లెక్క చేయకుండా పోరాటం చేశారన్నారు. వైసీపీలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నానని, ఇబ్బం దులు పడ్డానని చెప్పుకొచ్చారు. పవన్ కళ్యాణ్ సారధ్యంలో పని చేయడం అదృ ష్టమన్నారు. జనసేన కార్యకర్తలకు ఏం జరిగినా తాము ఇక అండగా ఉంటా మని స్పష్టం చేశారు. 'రాయలసీమలో నా సామాజిక వర్గం కింద నేనొక్కడినే ఎమ్మెల్యే. నేను ఎన్నో అడిగినా ప్రజలు సమస్యపై ఈ ప్రభుత్వం స్పందించ లేదు. ప్రజలకు సేవ చేయలేని పార్టీలో అనవసరం అని బయటకి వచ్చా. ఇక నుండి పవన్ కళ్యాణ్‌తోనే నా ప్రయాణమన్నారు.

# పదేళ్లుగా మనలను గొర్రెలుగా మార్చారు

**ప్రత్యేకమోదాపై పోరాడకుండా ఏమార్చారు**

**చంద్రబాబు, జగన్ ఇద్దరూ మోసగాళ్లే**

**హోదావచ్చివుంటే ఎపి ఎప్పుడో అభివృద్ధి అయ్యేది**

**మోడీ కేడిలా ఎపిని మోసం చేశారు**

**ఇక సింహాల్లో పోరాడితేనే హోదా సాధ్యం**

**కాంగ్రెస్ మాత్రమే దీన్ని సాకారం చేయగలదు**

**పార్టీ ఆందోళనా కార్యక్రమంలో షర్మిల పిలుపు**



(ప్రజాతీర్పు ప్రతినిధి, విజయవాడ)
రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఊపిరి లాంటిది. ఈ విషయంలో తల్లి లాంటి ఏపీని జగన్ వెన్నుపోటు పొడిచారని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ప్రతిపక్ష నేతగా నిరాహార దీక్షలు చేశారు. మూకుమ్మడి రాజీనామాలు చేద్దామన్నారు. సీఎం అయ్యాక ఆ పార్టీ నుంచి ఒక్కరైనా రాజీనామా చేశారా? ఒక్కటైనా నిజమైన పోరాటం చేశారా? అని సూటిగా ప్రశ్నించారు. ప్రత్యేక హోదా కోసం పోరాటం చేస్తానని వైఎస్ షర్మిల ప్రకటించారు. రాష్ట్రం విడిపోయి పదేళ్లు అవుతున్నా హోదా రాలేదన్నారు. పదేళ్ల నుంచి ఆంధ్రవారిని అధికార పార్టీలు గొర్రెలను చేశారని షర్మిల ధ్వజమెత్తారు. హోదా కోసం సింహాల మాదిరిగా ఉద్యమించాల్సిన సమయం వచ్చిందన్నారు. హోదా గురించి తలచుకొని షర్మిల కన్నీటి పర్యంతం అయ్యారు. 'గత పదేళ్ల నుంచి హోదా ఊసే లేదు. హోదా అంటే ఏంటోనని వింతగా చూస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ కోసం ప్రత్యేక హోదా ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఉద్యమించాలని నిర్ణయించు కుంది. ప్రత్యేక హోదా ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడకుంటే హోదా రాదు. 10 ఏళ్లలో ఏ ఒక్కరూ పోరాటం చేయలేదు. ప్రత్యేక హోదా - ఆంధ్రుల హక్కు. ప్రజలు గొర్రెల లెక్క కాదు...సింహాల లెక్క బ్రతకాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పారు. గొర్రెలను బలి ఇస్తారు.. సింహాలను బలి ఇవ్వరు అన్నారు. హోదా విషయంలో 10 ఏళ్లు గొర్రెలు అయ్యాం. మొదటి 5 ఏళ్లు చంద్రబాబు గొర్రెలను చేశాడు. తర్వాత 5 ఏళ్లు జగన్ గొర్రెలను చేశాడు. ఇప్పుడు మనం గొర్రెలం కాదు సింహాలం. సింహాల మాదిరిగా పోరాటం చేయక పోతే హోదా రాదు. పోరాడితే పోయేది ఏమి లేదు..బానిస సంకెళ్లు తప్పా అని' షర్మిల విరుచుకుపడ్డారు. 'తాము ఇన్నాళ్లు మంచిగా ఉన్నది చాలు. అలా ఉంటే హోదా ఇచ్చారా ? మంచిగా ఉంటే పోలవరం కట్టారా? ఆంధ్రులను మోసం చేసిన ప్రధాని మోదీ ఒక డిఫాల్టర్. మోదీ ఒక కేడీ. హోదా వచ్చి ఉంటే మన రాష్ట్రం డెవలప్ అయ్యేది. హోదా వస్తే రూ.15 లక్షల కోట్లు వచ్చేవి. జగన్ అన్నకి అభివృద్ధి ధ్యాస లేదు. మాట ఇచ్చి మడత పెట్టిన ఘనత జగన్‌ది. జలయజ్ఞం కింద వైఎస్ఆర్ కట్టిన ప్రాజెక్ట్‌లకు దిక్కులేదు. వ్యక్తిగత రాజకీయాల కోసం ఏపీకి రాలేదు. రాజకీయాలు కావాలంటే 2019లో ఇక్కడ పార్టీ ఏర్పాటు చేసే వారం. హోదా సాధన, విభజన సమస్యల కోసం వచ్చా. రాహుల్ గాంధీ ఇచ్చిన మాటతో వైఎస్ఆర్ బిడ్డ ఆంధ్రలో అడుగు పెట్టింది. హోదాపై మొదటి సంతకం పెడతా అని హామీ ఇచ్చారు. అందుకే వచ్చా. హోదా లేకపోతే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి లేదు. హోదా రాకపోతే మన బిడ్డలకు ఉద్యోగాలు రావు. రాష్ట్రానికి భవిష్యత్ లేదు. ప్రత్యేక హోదా ఊపిరి అవుతుంది. ఊపిరి లేకుండా బ్రతక గలమా ? రాష్ట్రమంతా కాంగ్రెస్ శ్రేణులు ఉద్యమించాలి. హోదా సాధించే వరకు విశ్రమించేది లేదు అని' షర్మిల స్పష్టం చేశారు. బీజేపీకి రాష్ట్రంలో ఒక్క ఎంపీ లేరు .. ఒక్క ఎమ్మెల్యే లేరు. అయినా రాష్ట్రంలో బీజేపీ రాజ్యం ఎలుతుంది. జగన్ ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారు. జగన్ అధికారంలో ఉంటే బీజేపీ ఉన్నట్లే. హోదా వచ్చి ఉంటే వేల సంఖ్యలో పరిశ్రమలు వచ్చేవి. రాష్ట్ర విభజన జరిగి 10 ఏళ్లు దాటిన రాజధాని లేదు. హైదరాబాద్ 10 ఏళ్లు ఇస్తే అవసరం లేదని వచ్చారు. ఇక్కడ ఏం ఉద్ధరించారు. రాష్ట్రానికి సిగ్గు చేటు. ఇతర రాష్ట్రాల్లో అభివృద్ధి వేగంగా జరుగుతుంది. రాష్ట్రం మాత్రం 25 ఏళ్లు వెనక్కి వెళ్ళింది. ఆంధ్ర అభివృద్ధి నాది అని మోదీ హామీ ఇచ్చారు. ఏ ఒక్క హామీ సైతం నెరవేర్చలేదు అని' వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. వ్యక్తిగత కారణాల వల్ల తాను ఏపీ రాజకీయాల్లోకి అడుగుపెట్టలేదని వైఎస్ షర్మిల అన్నారు. అలా అనుకుంటే 2019లోనే ఇక్కడ అడుగు పెట్టేదాన్ని అని వ్యాఖ్యానించారు. పోరాడకపోతే ప్రత్యేక హోదా ఎప్పటికీ రాదన్నారు. ఈ క్రమంలో ఆమె భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు. 'హోదా మన బిడ్డల హక్కు. దీన్ని ఎంతమంది పట్టించుకున్నారు? అది వచ్చి ఉంటే రాజధాని, పోలవరం మనం కట్టుకోలేమా? మన రాష్ట్రం ఎందుకు తక్కువగా ఉండాలి. ప్రత్యేక హోదా ఇస్తానన్న ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ. ఆయన మాటతోనే నేను ఏపీ రాజకీయాల్లో అడుగుపెట్టా అని షర్మిల అన్నారు.





## తెలంగాణ మాదిగ మహా దండు మండల అధ్యక్షునిగా బరిగెల సురేష్

**ఎండపల్లి, మార్చి 7 ( ప్రజా తీర్పు ప్రతినిధి)**

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండల మాదిగ మహాదండు సంక్షేమ సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం కిషన్ రావుపేట నాగపల్లి లక్ష్మి నర్సింహాస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం వెల్గటూర్ మండల అధ్యక్షుడిగా మండలంలోని పైడిపల్లి గ్రామానికి చెందిన బరిగెల సురేష్ ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుశనపల్లి దుర్గయ్య నియామక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా బరిగెలసురేష్ మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన మాదిగ కుల బాంధవులందరికీ, జాతీయ నాయకులు బొల్లి స్వామి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, మండలంలోని మాదిగ కులస్తులందరినీ ఐక్యపరుస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, మాదిగ కులస్తులను సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందే విధంగా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి మండల అధ్యక్షుడు చొప్పదండి రాములు, నాయకులు కల్లెపెల్లి మల్లయ్య, లింగయ్య, ఎల్తూరి మల్లేష్, వేముర్ల రాజ్ కుమార్,అశోక్, గజ్జల రాజు, చొప్పదండి వంశీ, కుంటాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఎంపీ వదిరాజు రవిచంద్రను శాలువాలతో సత్కరించారు

**భద్రాద్రి కొత్తగూడెం మార్చ్ 7 ( ప్రజా తీర్పు )**

కొత్తగూడెం బి ఆర్ ఎస్ నాయకులు. కెసిఆర్ ఆశీర్వా దంతో రాజ్యసభ సభ్యుడిగా 2వ సారి ఎన్నికై ఖమ్మం జిల్లా కేంద్రానికి విచ్చేసిన వద్దిరాజు రవిచంద్ర కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కొత్తగూడెం బి ఆర్ ఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి మోరే భాస్కర్ రావు, విద్యార్థి జిల్లా అధ్యక్షులు సంకుబాపన అనుదీప్, మాజీ మండల అధ్యక్షులు ఎండి హుస్సేన్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.




## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి.

### మున్సిపల్ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం.

**ప్రజా తీర్పు కరీంనగర్ మార్చ్ 7.**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకులను శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మహిళా దినోత్సవం ధర్మ వీర యోగా వారి ఆధ్వర్యంలో టీవీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గౌరవ శ్రీమతి ఆకుల రజిత వెంకన్న చైర్పర్సన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి మహిళ పురుషులతో సమానంగా కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ మరియు రాజకీయంగా అధికారులుగా వ్యాపారవేత్తంగా కుటుంబానికి సహకారాలు అందిస్తున్న సందర్భంలో మహిళలు కూడా తమ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి యోగా లాంటి కార్యక్రమాలు నిర్వహించుకుంటూ తమ ఆరోగ్యాలు కాపాడుకుంటూ తమ కుటుంబాలకు అండగా నిలవాలని ఈ సందర్భంగా పలువురు మహిళలను సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీమతి ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి వైస్ చైర్మన్, శ్రీమతి కొంకటి నళినీ దేవి, శ్రీమతి బొజు రమాదేవి, శ్రీమతి వాలా సుప్రజా నవీన్ రావు, కౌన్సిలర్లు మహిళా నాయకులు, మహిళ లు, తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా తిప్పారం మల్లేశం

**కే రాజారెడ్డి ప్రజా తీర్పు బెజ్జంకి.**

బెజ్జంకి మండలం పాపయ్యపల్లి గ్రామానికి చెందిన తిప్పారపు మల్లేషమును కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ తెలిపారు.. మల్లేశం మాట్లాడుతూ తనకు ఈ పదవి బాధ్య తలు ఇచ్చినందుకు గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారికి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ మండల అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి మరియు తన పదవి కోసం,కృషి చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాబోవు పార్లమెంటు ఎలక్షన్లలో పార్టీ కోసం, పార్టీ అభ్యున్నతి కోసం తన వంతు కృషి చేస్తానని బెజ్జంకి మండలంలో ఇతర పార్టీలకన్నా అత్యధిక మెజారిటీ చూపిస్తానని ఆయన అన్నారు.




# కేటీఆర్ సవాల్‌కు నేను సిద్ధం

### ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటా

### గెలిస్తే బీఆరెస్ మూసేస్తారా

### నోరు హద్దులో పెట్టుకో లేకుంటే కరీంనగర్ లో అడుగు పెట్టలేవ్

### కేటీఆర్ పై విరుచుకుపడ్డ బండి సంజయ్

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ )**



కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎవరేం చేశారో చర్చించేందుకు సిద్ధమా? అంటూ మాజీమంత్రి కేటీఆర్ విసిరిన సవాల్ ను స్వీకరిస్తున్నట్టు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. కరీంనగర్ అభివృద్ధితోపాటు తాను చేసిన పోరాటాలు, బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతిపై కరీంనగర్ కమాన్ వేదికగా చర్చించేందుకు సిద్ధమని బండి ప్రకటించారు. తనతో చర్చించేందుకు కేసీఆర్ ను తీసుకురావాలని కోరారు ఈ సందర్భంగా కేటీఆర్ కు ప్రతి సవాల్ విసిరారు. "కరీంనగర్ కు తాను చేసిన అభివృద్ధితోపాటు రాముడి అంశంపైనా ఎన్నికల్లోకి వెళుతున్నా నేను ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటా, ఓడిపోతే హిందుత్వం, బీజేపీ గురించి మాట్లాడను, నేను గెలిస్తే బీఆర్ఎస్ పార్టీని మూసేసి ఫామ్ హౌజ్ కే పరిమితమైతారా అటూ సవాల్ సంధించారు. రాముడి పేరు చెప్పుకుని ఆనాడు ఎన్టీఆర్ వద్ద ఎమ్మెల్యే టిక్కెట్ సంపాదించిన మీ అయ్య అదే రాముడి పేరున్న ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచిన సంగతిని గుర్తుంచుకోవాలన్నారు. ఇకపై తన గురించి మాట్లాడేటప్పుడు నోరు హద్దులో పెట్టుకుని మాట్లాడాలని, అడ్డగోలుగా మాట్లాడితే కరీంనగర్ లో అడుగు కూడా పెట్టనీయబోమని వార్నింగ్ ఇచ్చారు. ప్రజాహిత యాత్రలో భాగంగా గురువారం సాయంత్రం చొప్పదండి పట్టణానికి విచ్చేసిన బండి సంజయ్ కు స్థానిక ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పూలు చల్లి, పటాకులు పేల్చి ఘన స్వాగతం పలికారు. మహిళలు పెద్ద ఎత్తున ఎదురేగి మంగళహారతి పట్టి స్వాగతం పలికారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. మాజీ మంత్రి సిరిసిల్ల శాసనసభ్యులు బిఆర్ఎస్ శాసనసభ్యులు కేటీఆర్ పై బండి సంజయ్ నిప్పులు చెరిగారు. అయ్య పేరు చెప్పుకొని మంత్రి అయ్యావు, నీ బతుకు ఎందో చెప్పు,అమెరికాలో చిప్పలు కడిగిన నువ్వు నన్ను విమర్శిస్తావా అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటిఆర్ అసలు పేరు అజయ్ రావు,ఎన్టీఆర్ టికెట్ ఇవ్వకుంటే పేరు మార్చి నందమూరి తారక రామారావు అని పేరు పెట్టిండు అని పేర్కొన్నారు. పేరు పెట్టకుంటే మీ అయ్యకు టికెట్ వచ్చేదా అని ప్రశ్నించారు. కండకావరం, అహంకారం తలకెక్కి కేటిఅర్ ఇష్టానుసారం మాట్లాడుతున్నాడని బండి విరుచుకు పడ్డారు. దేవుడిని నమ్మని సన్నాసి కేటీఆర్ రాముడి గురించి మాట్లాడటానికి సిగ్గుండాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేములవాడ ,కొండగట్టు, ధర్మపురి ఆలయాల అభివృద్ధి చేస్తా అని కెసీఆర్ మోసం చేసిన విషయాన్ని మర్చిపోకు కేటీఆర్ అని అన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసి గెలిపించాలని బండి సంజయ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నీమహాశివరాత్రి ఏర్పాట్లు సర్వం సిద్ధం: టీచర్ల కిషన్ రావు ఈవో

**ప్రజా తీర్పు కరీంనగర్ హుస్నాబాద్ మార్చ్ 7.**



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పొట్లపల్లి లోని ప్రసిద్ధ శ్రీ స్వయంభూ రాజేశ్వర టీవీస్వామి దేవాలయంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. చలువ పందిళ్లు, భారీ క్యూ లైన్లు, మంచి నీటి సౌకర్యంతో పాటు రవాణా సౌకర్యం కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతున్నాని తెలిపారు. వేములవాడ రాజన్న దేవాలయం తర్వాత రాష్ట్రంలో పొట్లపల్లిలోని శ్రీ స్వయంభూ రాజేశ్వర స్వామి దేవాలయం ప్రసిద్ధి చెందినదని ఆలయ ఈవో కిషన్ రావు తెలిపారు. 1996 నుండి శ్రీ స్వయంభూ రాజేశ్వర స్వామి వారు భక్తుల పూజలు అందుకుంటూ కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా ప్రసిద్ధి చెందారన్నారు. నేటి నుండి మూడు రోజుల పాటు శివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతాయని, అన్నారు. వీటితోపాటు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. శివరాత్రి రోజున శివుడికి అభిషేకం చేస్తే సప్త జన్మలలోని పాపములు తొలగిపోయి, అన్ని శు



భములే కలుగుతాయని పేర్కొన్నారు. పోయినసారి కంటే ఈసారి శివరాత్రి ఉత్సవాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## 9న నారీ విజయ భేరి వేడుకలు

### ప్రకృతి ఎన్జీవో వ్యవస్థాపకురాలు మూగ జయశ్రీ

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ )**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ప్రకృతి పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 9న నారీ విజయ భేరి పేరున వేడుకలు నిర్వహిస్తున్నట్లు ప్రకృతి పర్యావరణ సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి మూగ జయశ్రీ తెలిపారు. గురువారం కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ దశాబ్ది కాలంలో మహిళల, ప్రస్థానంలో అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ఆధిక్యతను చాటుకుంటు సాధికారతతో సమానత్వం దిశగా సాగుతున్న క్రమంలో అన్ని రంగాల్లోని మహిళలందరిని ఒక వేదిక మీదకు తీసుకొస్తూ వారిలో ఉన్న సృజనాత్మకతకు పదును పెడుతూ వివిధ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆమె పెర్కోన్నారు. 9న మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 6 గంట వరకు కరీంనగర్‌లోని రెవెన్యూ గార్డెన్‌లో ముగ్గుల పోటీలు , మెహందీ డిజైనింగ్ హేర్ స్టయిల్స్, ఏక్ మినేట్ ఆటలు, పాటల పోటీలు నిర్వహిస్తారు. అలాగే కాలేజీల్లో వ్యాసరచన పోటీలు జరుగుతాయని, సాయంత్రం 6 గంటలకు జరిగే ముగింపు కార్యక్రమంలో పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేయనున్నట్లు ఆమె తెలిపారు. మహిళలందరు అన్ని పోటీల్లో పాల్గోనవచ్చని ఏలాంటి ఎంట్రీ ఫీజులు లేవని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమాలను తిలకించడానికి వచ్చిన వారికి కూడ సర్ప్రైజ్ బహుమతులు ఇవ్వనున్నట్లు పెర్కోన్నారు. మహిళలందరు ఈ వేడుకల్లో పాల్గోని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## బిజెపి చిగురుమామిడి మండల అధ్యక్షుడిగా పైడిపల్లి శ్రీనివాస్

**( ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ )**



భారతీయ జనతా పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షులుగా పైడిపల్లి శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి గురువారం నియామకపు ప్రకటన విడుదల చేశారు. చిగురుమామిడి మండలంలో పార్టీ బలోపేతానికి, పటిష్టతకు , కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి శ్రీనివాస్ కృషి చేయాలని గంగాడి కృష్ణారెడ్డి సూచించారు. తనపై నమ్మకంతో మండల అధ్యక్షుని బాధ్యతలు ఇప్పించిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, నియమకానికి సహకరించిన బిజెపి నాయకులకు శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు.

# మహిళలకు సముచిత స్థానం ఇచ్చే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ : బండి రమేష్

**ప్రజాతీర్పు, కూకట్పల్లి, మార్చ్ 7:**

పార్లమెంటు ఎన్నికల్లో అభ్యర్థి విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి.ఈరోజు బాలనగర్ పార్టీ కార్యాలయంలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి వనజ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు వందమంది తో ఆమె కూకట్పల్లి నియోజకవర్గ ఇన్చార్జ బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయడానికి, ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై ముందుకు వస్తున్న నేతలకు నాయకులకు కార్యకర్తలకు స్వాగతం పలుకుతున్నాం అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు తోపాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు విశేష స్పందన రావడం హర్షణీయమని తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో ప్రతి ఒక్కరూ కష్టపడి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి తోడ్పాటు అందించాలని కోరారు ప్రవేశపెట్టిన పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలకు



వివరించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలకు ఎంతో విశ్వాసం ఉందని ప్రతి పేదవాడికి కాంగ్రెస్ పథకాలు అందే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. కొంతమంది అధికార దాహంతో దోచుకు తిన్నది కాకుండా కేవలం మూడు నెలలు కూడా గడవకముందే కాంగ్రెస్ పార్టీ నీ అప్రతిష్టపాలు చేసే విధంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు టిఆర్ఎస్ పార్టీని వారు చెప్పే మాటలకు ప్రజలు వినే స్థితిలో లేరని ఈ సందర్భంగా కొన్ని యాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన మహిళా నాయకురాలకు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి,రాష్ట్ర మహిళా నాయకురాలు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పుష్ప రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గ బీ బ్లాక్ అధ్యక్షురాలు రేష్మ, సాధు ప్రతాప్ రెడ్డి కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, స్వరూప, మేకల, మైఖేల్, దేవ సహాయం, సంజీవరావు, ఫణింద్ర, సుజాత, వాణి తదితరులు పాల్గొన్నారు .

# కాంగ్రెస్ పాలనలో రైతులకు కరెంట్ కష్టాలు





## బీఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శాసనసభ్యులు కేటీఆర్

( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ )

కాంగ్రెస్ పాలనలో రైతులకు కరెంట్ కష్టాలు మొదలయ్యాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రాత్రి 11:15 గంటల నుంచి వ్యవసాయానికి త్రీ ఫేజ్ కరెంట్ వస్తుందని ఎన్పీడీసీఎల్ రైతులకు మేసేజ్‌లు పంపుతుందని ఆయన తెలిపారు. దీంతో రైతులు అర్ధరాత్రి పూట బావుల వద్ద పడుకునే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా ఇరుకుళ్ళ గ్రామంలో సాగు నీరందక ఎండిన వరి పంట పొలాలను మాజీ ఎంపీ వినోద్ కుమార్ నేతృత్వంలో కేటీఆర్, గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఇప్పటి వరకు ఇలాంటి పరిస్థితి చూడలేదని తెలిపారు. మొదటిసారి పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. నేల నెర్రెలు బారుతోందని, మార్చి మొదటి వారంలోనే పరిస్థితి ఇలా ఉంటే ఏప్రి, మే నెలలో పరిస్థితి ఎలా ఉంటుందో అని రైతులు భయపడుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఎస్సారెస్పీలో నీళ్లు ఉన్నప్పటికీ కక్షతో కొన్ని నియోజకవర్గాలకు నీళ్లు ఇవ్వడం లేదని రైతులు వాపోయారని అన్నారు. రేవంత్ ప్రభుత్వం చిల్లర రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. ఏ నియోజకవర్గంలోనైనా రైతులు రైతులే అని స్పష్టం చేశారు. ఎస్సారెస్పీ నుంచి సాగునీరు విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని కేటీఆర్ పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రానికి కామధేనువు, కల్పతరువు లాంటిదని అభివర్ణించారు. మేడిగడ్డలో రిపేర్లు చేయకుండా ఈ ప్రభుత్వం రైతుల కొంపముంచుతోందని ఆరోపించారు. రైతుల మీద ప్రేమ ఉంటే కాఫర్ డ్యామ్ కట్టి నీళ్లు మళ్లించి పంటలను కాపాడాలని కేటీఆర్ కోరారు.



## ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా,ప్రజల నమ్మకాన్ని నిలబెడతా-వి.జగదీశ్వర్ గౌడ్

ప్రజాతీర్పు, కూకట్పల్లి, మార్చ్ 7:

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ మరియు మొగులమ్మ కాలనీలో పర్యటించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ,మౌలికవసతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఈరోజు ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ మరియు మొగులమ్మ కాలనీలో బస్తీలో ఉన్న సమస్యలను స్థానికులు వారి దృష్టికి తీసుకురావడం జరిగింది.అనంతరం ఆయా కాలనీలలో పర్యటించి స్థానికంగా ఉన్న సమస్యలను పరిశీలించారు అనంతరం సంబంధిత అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మారెళ్ళ శ్రీనివాసరావు, శశిధర్,రవి,రెహమాన్,లింగం,రఫీ,శివ,రాజా,బాలు మహిళా నాయకురాలు అరుణ తదితరులు పాల్గొన్నారు.




## ప్రత్యేక సమావేశములో కౌన్సిల్ సభ్యులు బడ్జెట్ ఆమోదము

హుజురాబాద్ ప్రజాతీర్పు
ప్రతినిధి కోరెం సుధాకర్ రెడ్డి

గురు వారం రోజున హుజురాబాద్ పురపాలక సంఘ చైర్ పర్సన్ శ్రీమతి గందె రాధిక ఆధ్వర్యములో బడ్జెట్ ప్రత్యేక సమావేశము ఏర్పాటు చేయడం జరిగినది. ఇట్టి సమావేశములో 2024-25 ఆర్థిక సం.నకు గాను రూ. 10,22,00,000/-ల బడ్జెట్ ప్రతిపాదనలను జూనియర్ అకౌంట్స్ అధికారి జి. సంధ్యారాణి ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు ఆమోదము తెలిపినారు. అట్టి వాటి వివరములు ఈ దిగువ తెలిపిన విధముగా కలవు.

2024-25 సం. సాధారణ నిధుల అంచనా ఆదాయము రూ. 6,77,00,000/-

2024-25 సం. ప్లాన్, నాన్ ప్లాన్ %డ% ఇతర నిధుల అంచనా ఆదాయము రూ. 3,45,00,000/-

మొత్తం అంచనా ఆదాయము రూ. 10,22,00,000/- , 2024-25 సం. సాధారణ నిధుల అంచనా వ్యయము రూ. 6,77,00,000/-

2024-25 సం. ప్లాన్, నాన్ ప్లాన్ %డ% ఇతర నిధుల అంచనా వ్యయము రూ. 3,45,00,000/-

మొత్తం అంచనా వ్యయము రూ. 10,22,00,000/- ఇట్టి కార్యక్రమము నందు వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, వార్డు సభ్యులు, కమిషనర్ సల్వాది సమ్మయ్య, కార్యాలయ మేనేజర్ కె. రాం మోహన్ రాయ్, మునిసిపల్ డిప్యూటీ. ఈ .ఈ . డి . ప్రభాకర్, ఇంచార్జి మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ జి. సాంబరాజు, టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ ఎన్. అశ్వినీ గాంధీ, ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ మాదారపు కిషన్ రావు, అకౌంట్స్ సెక్షన్ కంప్యూటర్ ఆపరేటర్ బండ వెంకటేష్, కార్యాలయ సిబ్బంది మరియు సానిటరీ జవాన్లు పాల్గొన్నారు



## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు క్షమాపణ చెప్పాలి

( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ )

బిఎస్పీ నేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ చేసిన అనుచిత వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిఎస్పీ పార్టీ నార్త్ జోన్ మహిళా కన్వీనర్ జన్ను స్వరూప పేర్కొన్నారు. ప్రవీణ్ కుమార్ ను రౌడీ గుండా అని అనుచిత వ్యాఖ్యలు చేసిన కొండ సురేఖ కుటుంబం అంటేనే గుండా గిరికి రౌడీయిజానికి కేరఫ్ అడ్రస్ అని విమర్శించారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 26 సంవత్సరాలు పోలీసు ఉద్యోగంలో మచ్చలేని అధికారిగా పనిచేశాడని అన్నారు. గురువారం కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో విలేకరులతో మాట్లాడుతూ రాజకీయాలలో పొత్తులనేవి సహజం అని అన్నారు. బహుజన సమాజ్ పార్టీ బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకుంటే మీకు వచ్చిన ఇబ్బంది ఏమిటీ అని స్వరూప ప్రశ్నించారు. మంత్రి కొండా సురేఖ వెంటనే కుమార్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షం లో సురేఖ ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరి%శీ%చారు. విలేకరుల సమావేశంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మేకల రవీందర్ కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షులు గాలి అనిల్ కుమార్ మానకొండూరు అసెంబ్లీ మహిళ కో కన్వీనర్ భామండ్ల ప్రమీల కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ ప్రమీల కరీంనగర్ అసెంబ్లీ మహిళ కన్వీనర్ అల్లూరి అనురాధ రియాజ్ పర్వీన్ గన్నేరువరం మండల అధ్యక్షుడు బామర్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజా తీర్పు ప్రతినిధి రమేష్
ముస్తాబాద్ మార్చి 07



రాజన్న సిరిసిల్ల జిల్లా : ముస్తాబాద్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో సురేష్ ఆధ్వర్యంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు, మహాశివ రాత్రి అదే రోజు మహిళా దినోత్సవం ఉన్నందున సెలవు దినం కాబట్టి ముందుగానే మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించామని తెలిపారు,అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నో ఏండ్లుగా కార్యాలయంలో ప్రజలకు ప్రభుత్వా నికి అనుగుణంగా సేవలందిస్తూ ఉన్నారు,ఈ సందర్భంగా జూనియర్ అసిస్టెంట్లు రికార్డ్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న 8 మంది మహిళలకు శాలువాతో సన్మానించారు అనంతరం కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు, ఈ కార్యక్రమం లో డిప్యూటీ తాహాసిల్దార్ సురేష్, ఆర్ ఐ శ్యాంమ్, రఘు, కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు...



## కెసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయండి. పార్టీ శ్రేణులకు సతీష్ బాబు పిలుపు.

ప్రజా తీర్పు కరీంనగర్ మార్చి 7.

ఈనెల 12వ తేదీన కరీంనగర్ శ్రీ రాజరాజేశ్వర డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసే భారత రాష్ట్ర సమితి బహిరంగ సభను విజయవంతం చేయాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే కొడుతున్న సతీష్ కుమార్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం అక్కన్నపేటలో మండల కేంద్రంలో మండల అధ్యక్షులు సాంబరాజు అధ్యక్షతన ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో గెలుపు ఓటములు సహజమని పదవులు ఉన్నా లేకపోయినా మనలను నమ్ముకున్న కార్యకర్తల కోసం పోరాటం చేస్తూ అధికార పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండ కడుతూ ప్రజల ముందుకు నడిపించాలని ఆయన కార్యకర్తలను కోరారు. అలాగే రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో మన మాజీ పార్లమెంటు సభ్యులు బోయిన్పల్లి వినోద్ కుమార్ పోటీలో ఉన్నందున వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లాగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమ టిఆర్ఎస్ నాయకులు కాసర్ల అశోక్ బాబు బీలు నాయక్ జడ్పిటిసి మంగా ఎంపీపీ లక్ష్మి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయన్న తో పాటు వివిధ గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహిళ సంక్షేమానికి పెద్దపీట వేసిన కాంగ్రెస్ సర్కార్

### కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎండి బషీర్

ఎండపల్లి, మార్చి 7 ( ప్రజా తీర్పు ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎంపీటీసీ సభ్యుడు ఎండి బషీర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఐకెపి ఏపీఎం చంద్రకళ తో పాటు మహిళలంతా అధిక సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎండి బషీర్ మాట్లాడుతూ మహిళా సంక్షేమం కోసం కాంగ్రెస్ సర్కార్ పెద్దపీట వేసిందని అన్నారు. మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, ప్రభుత్వ పథకాలన్ని మహిళలు అంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వెల్గటూర్ మండల ఐకెపి ఎపిఎం చంద్రకళ, గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారి, మండల తహసిల్దార్ రవికాంత్, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, మహిళ గ్రామైక్య సంఘం నాయకురాళ్లు, అంగన్ వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవా సంబరాలు

# నేన్నెల్ ఎంపిడిఓ ఆఫీసులో ఆటల పోటీలు

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు

గొల్లపల్లి ఎంపిటిసి బొమ్మెన హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో

రేపు మార్చ్ 08 తేదీన "అంతర్జాతీయ మహిళా దినోత్సవం" సందర్భంగా

ప్రజా తీర్పు న్యూస్ మార్చ్ 07 నెన్నెల మంచిర్యాల జిల్లా ఇంఛార్జి దండే భూమన్న



నెన్నెల మండల కేంద్రంలోనీ "ఎంపిడిఓ కార్యాలయం" వద్ద మహిళలకి వివిధ రకాల "క్రీడా పోటీలు" నిర్వహించి బహుమతులు ప్రదానం చేసిన బొమ్మెన హరీష్ గౌడ్ మాట్లాడుతూ మన భారతీయులు, భూమితోపాటు సమస్త ప్రకృతినీ స్త్రీమూర్తిగా ఆరాధిస్తూ గౌరవిస్తారు "మాతృదేవోభవ" అని దైవంగా పూజిస్తాం. మహిళలకు సమాన అవకాశాలు కల్పించి ప్రోత్సహిస్తే వారు రాణించని రంగమంటూ ఉండదంటు లేదు అని తల్లిగా.. గృహిణిగా ఆమె అందించే సేవలు అమూల్యమైనవి... వెల కట్టలేనివి అని మహిళలు అందరూ అన్ని రంగాల్లో ముందుకు రావాలని హరీష్ గౌడ్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొమ్మెన శ్రీమతి దేవి ,ఏపీఎం విజయ లక్ష్మి , మాజీ సర్పంచ్ తోట సుజాత శ్రీనివాస్ ఖర్జి జంగల్ పెట్ ఎంపిటిసి శిరీష మధునయ్య , అవడం యువ నాయకులు చీర్ల కిషన్ రెడ్డి , మరియు మహిళ మండల అధ్యక్షురాలు దుగుట లక్ష్మి,వర్ణలత,అమృత రాజక్క,సునీత దుర్గా భవాని,శంకరమ్మ, సువర్ణ జై శాంత మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి శ్రీనివాస్ ,గడ్డం శ్రీనివాస్ గౌడ్ , బండి సాయి కుమార్ ,కంపెలా రాజశేఖర్ , మండల నుండి వివిధ గ్రామాల మహిళలు మరియు మహిళ సంఘాలు, యువతులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రిషిదప్లే స్కూల్లో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన ఆకట్టుకున్న విద్యార్థుల సైన్స్ ప్రాజెక్టులు

( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ )

భారతరత్న నోబల్ అవార్డ్ గ్రహీత సర్ సివి రామన్ సేవలు చిరస్మరణీయమని రిషి విద్యాసంస్థల చైర్మన్ కామరపు చెన్నప్ప కొనియాడారు. గురువారం కరీంనగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీలోని రిషి ద ప్లే స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్నీ చెన్నప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ చిన్నప్ప మాట్లాడుతూ సివి రామన్ చిన్నతనం నుండే వైజ్ఞానిక శాస్త్రంలో గొప్ప విషయాలను కనుగొన్నారని చెప్పారు. ఆయన రూపొందించిన రామన్ ఎఫెక్ట్ నేటికి ఎన్నో సత్ఫలితాలిస్తుందని అన్నారు. రామన్ మార్గదర్శకాలను తుచ ఆచరిస్తే అద్భుత ఫలితాలు సాధిస్తామని అన్నారు. రామన్ ఫెక్ట్ గుర్తించిన సందర్భంగా జరుపుకునే జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకుని సైన్స్ ఫెయిర్ అనే పేరుతో వైజ్ఞానిక ప్రదర్శన చేపట్టడం జరిగి%శీ%దని చెప్పారు. ఇందులో సుమారు 250 మంది చిన్నారులు వివిధ ఆకర్షనీయమైన, ఆలోచింప చేసే నమూనాలను రూపొందించి వీక్షకులకు ఆకట్టుకున్నారు. చిన్నారులు చిట్టి ఆలోచనలతో తయారు చేసిన రామాయన్, న్యూ పార్లమెంట్ హౌజ్, కెలిడియో స్కోప్, ఏరో స్పెఎస్ చంద్రయాన్ 3, వంటి పలు నమూనాలు ఆకట్టుకున్నాయి. సైన్స్ ఫేర్ కు హాజరైన తల్లిదండ్రులు, విద్యార్థులు వర్ణించిన విధానాలకు ఆకర్షితులై సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్ లో మరిన్ని అత్యుత్తమ నమూనాలు రూపొందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ కామారపు కౌశల్, అడ్మిన్ రజిత, మహిళా టీచర్లు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రం అందజేత..

### బిబిజెపి జిల్లా కార్యాలయ సహాయ కార్యదర్శి భాద నరేష్

ప్రజా తీర్పు ప్రతినిధి రమేష్ ముస్తాబాద్ మార్చ్ 07

రాజన్న సిరిసిల్ల జిల్లా: ముస్తాబాద్ మండలం చికోడు గ్రామంలోని బస్సు సౌకర్యం కల్పించాలని బిజెపి జిల్లా కార్యాలయ సహాయ కార్యదర్శి భాద నరేష్, గురువారం రోజున సిరిసిల్ల డిపో మేనేజర్ కలిసి చికోడు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ బస్సు సౌకర్యం లేక పరీక్షల సమయంలో రాను పోవడానికి దాదాపు 100 విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు, విద్యార్థుల పక్షాన గ్రామానికి తక్షణమే బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు, డిపో మేనేజర్ కూడా సానుకూలంగా స్పందించి త్వరలోనే బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు అని తెలిపారు,ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యాలయ సహాయ కార్యదర్శి భాద నరేష్, గున్నాల శివ కుమార్ గౌడ్ ఆరుగురు నరేందర్,అఖిల్, తదితరులు పాల్గొన్నారు..



## విద్య ద్వారానే మహిళా సాధికారత సాధ్యం

**మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు సత్యప్రసన్నారెడ్డి**

( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ )

విద్య ద్వారానే మనం అన్ని రంగాల్లో విజయం సాధిస్తామని కావున మహిళలు విద్యావంతులు కావాలని మహిళా కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి పేర్కొన్నారు. ఈ పోటీ ప్రపంచంలో నిలదొక్కు కోవాలంటే మహిళలు ధైర్యంగా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. మహిళ దినోత్సవ వేడుకలు కరీంనగర్ డీసీసీ కార్యాల యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్లు ప్రోత్సాహకాలు అందిపుచ్చుకొని మహిళలు స్వయం సమృద్ధి సాధించాలని ఆమె కోరారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలను సన్మానించారు. ఈ సందర్బంగా మహిళా రైతు లత స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ ఆరుణ వాచ్ ఉమెన్ లతా కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకురాలు భారతమ్మ , బస్సులలో యాత్రికులను తీసుకవెల్లి స్వయం ఉపాది పొందుతున్న మహిళ యశోద లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రంలో రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు చెర్ల పద్మ భారతమ్మ పద్మ సంధ్య నేరెళ్ళ కవిత లత స్వప్న స్వరూప రజితారెడ్డి వందన సత్య రోజా దేవేంద్ర లక్ష్మి, అంజలి తదితరులు పాల్గోన్నారు.

# కుటుంబాన్ని తీర్చిదిద్దడం నుండి దేశాన్ని పాలించే వరకు మహిళల పాత్ర కీలకమైనది

**ప్రజా తీర్పు న్యూస్ మార్చ్ 07 నస్పూర్ మంచిర్యాల జిల్లా ఇంఛార్జి దండే భూమన్న**



కుటుంబాన్ని తీర్చిదిద్దడం నుండి దేశాన్ని పాలించే వరకు అన్ని రంగాలలో మహిళల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, జిల్లా సంక్షేమశాఖ అధికారి కె.చిన్నయ్య, డి.సి.సి.పి. అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు సామాజికంగా ఎంతో తోడ్పాటు అందిస్తున్నారని, దేశం ప్రథమ పౌరురాలి స్థానంతో పాటు ముఖ్యమంత్రులు, మంత్రులు, ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్., ఆర్మీ, నేవి, ఎయిర్ఫోర్స్, శాస్త్రవేత్తలుగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ప్రతి రంగంలో వారి ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న మహిళలు సాధిస్తున్న విజయాలకు గుర్తించినిచ్చి మరింత ప్రోత్సాహించాలని అన్నారు. లింగ బేధం లేకుండా అబ్బాయిలను, అమ్మాయిలను ఒకేలా చూస్తూ సమాన అవకాశాలు కల్పించాలని, తద్వారా మహిళలు ఎదగడానికి ఎక్కువ అవకాశాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఓర్పు, సహనంతో కుటుంబాన్ని తీర్చిదిద్దడంతో పాటు సంస్కారం కలిగిన భావితరాలను అందించడంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. మహిళలకు ఆత్మస్థైర్యమే గొప్ప ఆయుధమని, మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక భద్రతా చర్యలు చేపడుతుందని తెలిపారు. బెల్లంపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కృషి చేస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందే దిశగా ప్రోత్సహిస్తుందని, అన్ని రంగాలలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. మహిళాలకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడంలో ముందుండి పని చేస్తామని అన్నారు. డి.సి.సి.పి. అధ్యక్షురాలు మాట్లాడుతూ మహిళా దినోత్సవం కేవలం ఒక్కరోజు జరుపుకునే వేడుక కాదని, మహిళలు ప్రతి రోజు ప్రతి పనిలో నిమగ్నమై దేశ అభివృద్ధికి తోడ్పడుతున్నారని, మహిళని ఒక ఆదిశక్తిగా పూజించే దేశం మనదని అన్నారు. ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో మహిళలు కుటుంబాన్ని సరిదిద్దుకుంటూ, సమాజానికి మంచి భావితరాలను అందిస్తూ ఉద్యోగాలలో, రాజకీయాలలో, వివిధ ఉన్నత పదవులలో రాణిస్తున్నారని, అన్ని రంగాల్లో మరింత ముందుకు సాగేందుకు తమ వంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. జిల్లా వైద్య-ఆర్యోగ శాఖ ఆధ్వర్యంలో రూపొందిన గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధంకు సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించారు. గర్భస్థ శిశువుగా లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని, పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, ప్రోత్సహించిన వారికి 3 సం?ల వరకు జైలు శిక్షతో పాటు 50 వేల రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుందని, ప్రతి శిశువు అపురూప బహుమతి అని అన్నారు. జిల్లాలోని గ్రామపంచాయతీలు, పురపాలక సంఘాలలో భ్రూణ హత్యల నివారణపై విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా అధికారులు, ఉద్యోగులను ప్రశంసా పత్రాలతో సత్కరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. దివ్యాంగులకు ప్రభుత్వం మంజూరు చేసిన మోటార్ సైకిళ్ళను లబ్దిదారులకు పంపిణీ చేశారు.



## కోహెడ మండల బీఆరెస్ అధ్యక్షునిగా పెరుగు నరేందర్ రెడ్డి

( ప్రజాతీర్పు ప్రతినిధి కోహెడ )

భారతీయ రాష్ట్ర సమితి కోహెడ మండల శాఖ అధ్యక్షునిగా పెరుగు నరేందర్ రెడ్డిని నియమించారు. ఈ మేరకు హుస్నాబాద్ శాసన సభ్యులు వొడితల సతీష్ కుమార్ గురువారం ప్రకటించారు. అనేక సంవత్సరాలుగా అధ్యక్షులుగా కొనసాగుతున్న ఆవుల మహేందర్ ను ఎట్టకేలకు తొలగించారు. బిఆర్ఎస్ పార్టీలో రెడ్డి సామాజిక వర్గానికి మండలంలో తీవ్ర అన్యాయం జరుగుతోందని శాసనసభ ఎన్నికల ముందు బీఆరెస్ కు చెందిన రెడ్డి సామాజిక వర్గ నేతలు తిరుగుబాటు చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికి రెడ్డి సమాజిక గుర్తించి మండల శాఖ అధ్యక్షునిగా నియమించడం జరిగింది. నరేందర్ రెడ్డి నియామకం పట్ల పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి కోహెడ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు, మాజీ ఎంపీపీ తిప్పారపు శ్రీకాంత్ ఎంపీటీసీ సభ్యులు కోన శేఖరు, కోహెడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంధి శ్రీనివాస్ రెడ్డి జెడ్పిటిసి మాజీ సభ్యులు పొన్నాల లక్ష్మణ్ పార్టీ నాయకులు ఇప్పలపల్లి కృష్ణమూర్తి, కొక్కుల సురేష్, ఆవుల మహేందర్ తోట ఆంజనేయులు గవ్వ వంశీధర్ రెడ్డి చుక్క శ్రీనివాసు అబ్దుల్ రహీం తదితరులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం అందరిని కలుపుకొని పనిచేస్తానని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. తన నియామకానికి సహకరించిన శాసనసభ్యులు సతీష్ కుమార్ ఇతర నేతలకు ధన్యవాదాలు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రంలో మహిళా దినోత్సవ వేడుకలు

రాయికల్ ప్రతినిధి చెట్ పెల్లి మారుతీ ( ప్రజాతీర్పు ) : రాయికల్ మండల కేంద్రంలోని 9వ వార్డులో గల అంగన్వాడి కేంద్రంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ శ్రీరాముల సువర్ణ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండి పిల్లల,తల్లుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు.తదనంతరం అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్ వైజర్ జి.పద్మావతి,టీచర్ లావణ్య, ఉమారాణి,ఆర్పీ శ్యామల, కోల రాధ, వార్డు మహిళలు పాల్గొన్నారు.





## వన్య ప్రాణి మరణానికి కారణమైన వ్యక్తి పై కేసునమోదు

**రాయికల్ ప్రతినిధి ( ప్రజాతీర్పు )**

రాయికల్ మండలం రాజానగర్ గ్రామానికి చెందిన సబావత్ రాజన్న అనువ్యక్తి తేది : 05.03-2024 మంగళవారం తన వ్యవసాయం పొలం చుట్టూ కరెంటు తీగను అమర్చాగా, విద్యుత్ తీగలు తగిలి ఒక అడవి జంతువు సాంబారు / మెకం మరణించడం జరిగింది. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు సంఘటనా స్థలానికి


చేరుకొని అడవి జంతువు మాంసం, గొడ్డలి, కత్తులు, కరెంటు తీగలను

స్వాదీనం చేసుకున్నారు. తదుపరి ఈ నేరం చేసిన సభవత్ రాజన్న తప్పించుకొనగా మరల తేది : 06.03.2024 రోజున పట్టుకొని అతడి పై వన్యప్రాణి సంరక్షణ చట్టం -1972 క్రింద కేసునమోదు చేసి అటవీశాఖ ఆదీనంలో వుంచుకొని గురువారం ముద్దాయిని జగితాల జూడీషియాలో ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించారు.ఈ కార్యక్రమంలో రాయికల్ ఆటవీ క్షేత్రాధికారి టి. భూమేష్, ఉప అటవీక్షేత్రాధికారి పి. చంద్రమౌళి, బీటు అధికారి యం.రమణారెడ్డి పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి మండల కేంద్రంలో బియ్యారేస్ పార్టి మండలఅధ్యక్షులుగా ఎన్నికైన పిట్టల మహేందర్

**ప్రజా తీర్పు ప్రతినిధి ఎల్కతూర్తి జగన్నాథ పూర్ శ్రీనివాస్ రెడ్డి**

ఉద్యమ నాయకునికి దక్కిన గౌరవం ఎల్కతుర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షునిగ పిట్టల మహేందర్ హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ గారు బిఆర్ఎస్ పార్టీ ఎల్కతుర్తి మండల అధ్యక్షునిగ పిట్టల మహేందర్ ను నియమించినట్లు తెలిపారు ముఖ్య అతిథిగ హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా సతీష్ కుమార్ గారు మాట్లాడుతూ పార్టీ స్థాపించినప్పటి నుండి క్రియాశీలకంగా పనిచేసిన అనుభవం అందరితో కలిసి మెలిసి ఉండే మనస్తత్వం గల నాయకుడు అన్నారు రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ ప్రతిష్టత కోసం విశ్వాసనీయతతో పనిచేస్తాడు అని ఆశిస్తూ మండల నాయకులతో కార్యకర్తలతో కలిసిమెలిసి అందరిలో ఒకరిల ఉంటూ పార్టీ కోసం కృషి చేస్తాడు అనే నమ్మకంతో మండల పార్టీ అధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్



గౌడ్.వైస్ ఎంపీపీ తంగెడ నగేష్.ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షులు కడారి రాజు. రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరీ స్వామి. రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి .సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి.మార్కెట్ కమిటీ డైరెక్టర్ .తంగేడ మహేందర్. రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్. మండల యూత్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి.సీనియర్ నాయకులు గుండా ప్రతాప్. రెడ్డి.మదన్మోహన్రావు. దేవేందర్రావు.సూరయ్య. సాతూరి చంద్రమౌళి. బాబు. శివాజీ. సమ్మయ్య. ప్రభాకర్ రావు. రవీందర్. యూత్ నాయకులు.భాష బోయిన సురేష్ యాదవ్.రంజిత్ కుమార్.వినయ్.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# ఈ 5 ఆహారాలు తీసుకుంటూ ఉంటే చాలు...!

కాలంతో పాటూ వాతావరణంలో కూడా మార్పు చోటు చేసుకుంటుంది. చలికాలం వచ్చినప్పుడు, చలికాలం నుండి వేసవి కాలం మొదలైనప్పుడు వాతావరణ మార్పుల వల్ల వివిధ రకాల అనారోగ్య సమస్యలు వస్తాయి. ఈ సీజనల్ సమస్యలు తాత్కాలికమే అయినా చాలా ఇబ్బంది పెడతాయి. వీటిని సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే వీటికి ధీటైన ఆహారాలు తీసుకోవాలి. వసంతకాలం వల్ల ఎదురయ్యే సీజనల్ సమస్యలను ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన సూపర్ ఫుడ్స్ వైపు ఓ లుక్కేస్తే..

**పాలకూర..**

పాలకూరలో రోగనిరోధక శక్తిని పెంచే గుణాలు పుశ్కలంగా ఉంటాయి. విటమిన్ ఎ, సి, ఇ, అలాగే యాంటీఆక్సిడెంట్లు, బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు అంటువ్యాధులతో పోరాడటానికి, మొత్తం రోగనిరోధక పనితీరుకు తోడ్పడతాయి. పాలకూరను సూప్, సలాడ్, పప్పు ఇలా.. ఏ రూపంలో తీసుకున్నా మంచి ఆరోగ్య ప్రయోజనాలుంటాయి.

**స్ట్రాబెర్రీలు..**

స్ట్రాబెర్రీలు కేవలం రుచిగా ఉండటమే కాదు.. వీటిలో విటమిన్-సి కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది తెల్లరక్తకణాల అభివృద్ధికి దోహదపడుతుంది. స్ట్రాబెర్రీలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వీటిని నేరుగానే తినవచ్చు.

**బ్రోకలీ..**

క్రూసిఫరస్ జాతికి చెందిన బ్రోకలి పోషకాలకు పవర్ హౌస్. బ్రోకలీలో విటమిన్-ఎ, సి, ఇ ఉన్నాయి. అలాగే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ, రోగనిరోధకశక్తి గుణాలకు ప్రసిద్ది చెందిన సల్ఫోరాఫేన్ ను కలిగి ఉంటుంది. ఇది సహజంగా రోగనిరోధక వ్యవస్థను బలంగా మార్చుతుంది.

**వెల్లుల్లి..**

వెల్లుల్లి వంటలకు రుచిని, సువాసనను మాత్రమే కాదు.. బోలెడు ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగిస్తుంది. వెల్లుల్లిలో అల్లిసిన్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ మైక్రోబయల్, రోగనిరోధక శక్తిని పెంచే లక్షణాలు కలిగి ఉంటాయి. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకుంటే జలుబు, ఫ్లూ, దగ్గు వంటి సీజనల్ సమస్యలు చాలా ఈజీగా తగ్గుతాయి. పైగా రోగనిరోధక శక్తిని కూడా బలంగా మార్చుతుంది.

**అస్పరాగస్..**

అస్పరాగస్ చలికాలం తరువాత బాగా అందుబాటులోకి వస్తుంది. ఇందులో విటమిన్-ఎ, సి, కె తో పాటూ ఫోలేట్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. అంతేకాకుండా అస్పరాగస్ లో ప్రీబయోటిక్ ఫైబర్లు ఉంటాయి. ఇవి కూడా రోగనిరోధక శక్తి బలపరచడంలో సహాకరంగా ఉంటాయి.













## దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యం

**రాయికల్ ప్రతినిది, చెట్ పెల్లి మారుతి ( ప్రజా తీర్పు )**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం రోజు మహిళా ప్రజాప్రతినిధులకు, వివిధ శాఖలలో పనిచేసే ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు ఎంపీడీవో చిరంజీవి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు రాణిస్తున్నారని మహిళలు లేని సమాజాన్ని ఊహించలేమని అన్నారు. మహిళల అభ్యున్నతికి తోడ్పడాలని వారిని అన్ని రంగాలలో ప్రోత్సహించాలని అన్నారు. అలాగే ఎంపీఓ సుష్మ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన సందర్భంగా ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో మహిళా ఎంపీటీసీ లు,మండల పరిషత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## జోగపూర్ నుండి మైలారం వరకు బిటి రోడ్డు వేయమని ఏమ్మేల్యే గడ్డం వినోద్ కు వినతి పత్రం

**ప్రజా తీర్పు న్యూస్ మార్చ్ 07 గొల్లపల్లి మంచిర్యాల జిల్లా ఇంఛార్జి దండే భూమన్న**

బెల్లంపల్లి లోని మున్సిపాలిటీ ఆఫీసులో నేన్నేల్ మండల్ గొల్లపల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమ్మినవేని రాజేష్, ఎమ్మెల్యే గడ్డం వినోద్ వారిని కలిసి జోగాపూర్ వాటర్ ట్యాంక్ నుండి మైలారం వెళ్లే బిటి రోడ్డు గుంతలు గుంతలుగా ఎన్నో రోజులుగా ఉండడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు కాబట్టి ఇట్టి సమస్యను ఎమ్మెల్యే వినోద్ వారికి లేఖ వ్రాతపూర్వకంగా ఇవ్వడం జరిగింది వారు స్పందించి ఈ సమస్యను కచ్చితంగా నెరవేరుస్తానని హామీ ఇవ్వడం జరిగింది



## ఉచిత విద్యుత్ అందించిన కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు

**ప్రజాతీర్పు, కూకట్పల్లి, మార్చ్ 7:**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన ఆరు గ్యారంటీలలో భాగంగా ఉచిత విద్యుత్ అమలులో కి వచ్చిన తరుణంలో కూకట్పల్లి డివిజన్ లోని దయారుగుడాకు చెందిన అనిలకుమార్ కు ఈ నెల జీరో బిల్లు రావడంతో తన ఆనందాన్ని కూకట్పల్లి కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్ తో మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు తో పంచుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు, ఈ సందర్బంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి ధన్యవాదములు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో మేకల రమేష్, గూడెపు నాగరాజు, సునీల్ యాదవ్, రాజేందర్, జ్యోతి, భాను, మేఘనత్ సురేష్ పాల్గొన్నారు.



## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణిలో ప్రోటోకాల్ రగడ

**రాయికల్ ప్రతినిధి, చెట్ పెల్లి మారుతీ ( ప్రజాతీర్పు ) మార్చ్ 7 2024**

రాయికల్ మండల కేంద్రంలో ప్రోటోకాల్ రగడ రగులుకుంది. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేపట్టారు. ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఫోటోలతో ఫ్లెక్సీ ఏర్పాటు చేయగా చెక్కుల పంపిణీకి వచ్చిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఫోటో ఫ్లెక్సీల లేకపోవడంతో నాయకులు,కార్యకర్తలు ఆందోళనకు దిగారు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గండ్ర రమాదేవి ఎమ్మెల్యేను విస్మరించడంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలని అధికారులు ప్రతిపక్ష నేతలను కించపరుస్తున్నారని ప్రజలచే ఎన్నుకోబడిన ఎమ్మెల్యే ఫోటో పెట్టకపోవడం శోచనీయమన్నారు.



## మంచిర్యాల జిల్లా కలెక్టర్ భగవత్ సంతోష్ కు వినతి పత్రం ఇచ్చిన బాల్క సుమన్

**ప్రజా తీర్పు న్యూస్ మార్చ్ 07**
**మంచిర్యాల జిల్లా ఇంఛార్జి దండే భూమన్న**

ఎల్ఆర్ఎస్ పథకానికి అప్లై చేసిన 25.44 లక్షల మందికి ఉచితంగా రెగ్యులరైజేషన్ చేస్తామని మాటలు కాంగ్రెస్ చెప్పింది. ఇప్పుడు వారి నుంచి ఎల్ఆర్ఎస్ చార్జీలను ముక్కు పిండి వసూలు చేసేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో పేద మధ్యతరగతి వర్గాలపైన ఒక్కొక్కరిపై లక్ష రూపాయల భారం పడనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 25.44 లక్షల కుటుంబాల వద్ద నుండి ఇప్పటికే రిజిస్ట్రేషన్ చార్జీలు తీసుకున్న ప్రభుత్వం మళ్లీ ఎల్ఆర్ఎస్ చార్జీలు వసూల్ చేయకూడదని మంచిర్యాల జిల్లా కలెక్టర్ భగవత్ సంతోష్ వారికి వినతిపత్రం అందించిన మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు బాల్క సుమన్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ , మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ , దుర్గం చిన్నయ్య.

## మార్చి 10 న జిల్లా స్థాయి చదరంగ పోటీలు

**( ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ )**

మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 10 న జిల్లా స్థాయి చదరంగ పోటీలు నిర్వహిస్తున్నట్లు జీనియస్ చెస్ అకాడమి నిర్వాహకులు కంకటి అనూప్ కుమార్ తెలిపారు. ఉచిత రిజిస్ట్రేషన్ కోసం 8341206989 లో సంప్రదించాలని విజేతలకు నగదు బహుమతి రు. 5000/- లు ఉంటుందని తెలిపారు. ఈ పోటీలు తెలంగాణ డెమోక్రాటిక్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ మేరకు గురువారం వాల్ పోస్టర్ విడుదల చేశారు.



# తొలిరోజు ముగిసిన ఆట..

## జైస్వాల్ సరికొత్త రికార్డు



టీమ్ ఇండియా యువ ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ యశస్వి జైస్వాల్ సంచలనం సృష్టించారు. తన కెరీర్‌లో మరో మైలురాయిని అధిగమించారు. ధర్మశాలలో జరిగే ఇంగ్లాండ్ భారత్ మధ్య జరిగే ఐదవ టెస్ట్ సిరీస్ లో తొలిరోజు మంచి ఆటతీరును కనబరిచారు. దీంతో గొప్ప ఆటగాళ్ల జాబితాలో చోటు దక్కించుకున్నారు. గురువారం హెచ్‌పిసిఎ గ్రౌండ్‌లో జైస్వాల్ చేసిన అర్ధ సెంచరీ 700 పరుగుల మార్క్ దాటింది. ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో లెఫ్ట్ హ్యాండ్ ఆటగాడు హాఫ్ సెంచరీ చేసి 712 పరుగులకు చేరారు. భారత మాజీ కెప్టెన్, స్టార్ బ్యాట్స్ మెన్ విరాట్ కోహ్లీ కూడా హిమాచల్ ప్రదేశ్‌లోని స్టేడియంలో ఇలాంటి చరిత్రను కలిగి ఉన్నారు. 35 ఏళ్ల వయసులో 2016 సంవత్సరంలో ఇంగ్లాండుతో జరిగిన హెూమ్ సిరీస్‌లో 655 పరుగులు చేశారు. లెజెండరీ డిపెండబుల్ రాహుల్ ద్రవిడ్ కూడా 2002లో ఇంగ్లాండు జట్టుపై విదేశీ గడ్డమీద 602 పరుగులు చేసి మూడో స్థానంలో నిలిచారు. ఇండియాలో ఇంగ్లండ్‌తో జరిగిన 1961-62 సిరీస్‌లో విజయ్ మంజ్రేకర్ చేసిన 586 పరుగుల మొత్తం ఒక ఇండియన్ క్రికెటర్ 1979లో చేసి రికార్డు సృష్టించారు. అప్పట్లో సునీల్ గవాస్కర్ 542 పరుగులు చేసి ఐదవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఇండియన్ టూర్‌లోని చివరి టెస్టులో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్, భారత స్పిన్ బౌలర్ల ధాటికి తొలి రోజు మొత్తం పది వికెట్లను కోల్పోయింది. టీం మొత్తం 218 పరుగులకు ఆలౌట్ అయింది. ఇక సెకెండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన టీం ఇండియా తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఒక వికెట్ కోల్పోయి 135 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్ 58 బంతుల్లో 57 పరుగులు చేసి అవుట్ అయ్యారు. అలాగే బెన్ డకెట్, జాక్ క్రాలే, ఆలీ పోప్, జానీ బెయిర్‌స్టోతో పాటు కెప్టెన్ బెన్ స్టోక్స్‌లతో సహా ఐదు విలువైన వికెట్లను కుల్దీప్ యాదవ్ తీసి ఇంగ్లాండ్ టీంను పెవీలియన్ బాట పట్టించారు. స్టార్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా 26 పరుగుల వద్ద వెటరన్ బ్యాటర్ జో రూట్‌ను క్రీజు నుంచి తొలగించడంతో ఒక వికెట్ తన ఖాతాలో వేసుకున్నారు. అలాగే తన 100వ టెస్టు ఆడుతున్న రవిచంద్రన్ అశ్విన్.. టామ్ హార్ట్లీ, మార్క్ వుడ్, బెన్ ఫోక్స్, జేమ్స్ ఆండర్సన్‌లను ఔట్ చేయడంతో ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో అత్యధిక స్కోరును చేయలేకపోయింది.

### 218 పరుగులకే ఆలౌటైన ఇంగ్లండ్





భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య జరుగుతున్న చివరి టెస్ట్ మ్యాచ్ లో తొలి రోజు ముగిసింది. ఈ మ్యాచ్ లో తొలిరోజు టీమిండియా ఆట ముగిసే సమయానికి 30 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 135 పరుగులు చేసింది. క్రీజులో రోహిత్ శర్మ (52), శుభ్‌మన్ గిల్ (26) పరుగులతో ఉన్నారు. కాగా.. యశస్వి జైస్వాల్ 58 బంతుల్లో 57 పరుగులు చేసి పెవిలియన్‌కు బాటపట్టాడు. షోయబ్ బషీర్ బౌలింగ్ లో ఔటయ్యాడు. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి ఇంగ్లండ్ బ్యాటింగ్ ఎంచుకుంది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 57.4 ఓవర్లలో 218 పరుగులకు ఆలౌటైంది. భారత్ స్పిన్ బౌలర్ల దాటికి ఇంగ్లండ్ బ్యాటర్లు చేతులెత్తేశారు. కుల్దీప్ యాదవ్, అశ్విన్ చెలరేగడంతో ఇంగ్లండ్ 218 పరుగులకే ఆలౌటైంది. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 5, అశ్విన్ 4 పడగొట్టారు. రవీంద్ర జడేజాకే ఒక వికెట్ దక్కింది. ఇక.. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో జాక్ క్రాలే (79) పరుగులు చేశాడు. మిగతా బ్యాటర్లు ఎవ్వరూ పెద్దగా రాణించలేకపోయారు. డకెట్ (27), పోప్ (11), రూట్ (26), బెయిర్‌స్టో (29), స్టోక్స్ డకౌట్, ఫోక్స్ (24), హార్ట్లీ (6), షోయబ్ బషీర్ (11), వుడ్ డకౌట్, ఆండర్సన్ డకౌటయ్యారు. ఇక.. ఈ మ్యాచ్ లో టీమిండియా రెండు మార్పులతో బరిలోకి దిగింది. రజత్ పాటిదార్ స్థానంలో దేవదత్ పడిక్కల్ కు అవకాశం లభించింది. మరో ఆటగాడు ఆకాశ్ దీప్ స్థానంలో బుమ్రా తిరిగి వచ్చాడు. ఇక.. ఇంగ్లండ్ జట్టు ఒక్క మార్పుతో బరిలోకి దిగింది. ఆలీ రాబిన్సన్ స్థానంలో మార్క్ వుడ్‌కి అవకాశం లభించింది. ఇదిలా ఉంటే.. భారత దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్, ఇంగ్లండ్ మిడిలార్డర్ బ్యాట్స్‌మెన్ జానీ బెయిర్‌స్టోకు ఇది 100వ టెస్టు మ్యాచ్ కావడం గమనార్హం. ఇప్పటికే టీమిండియా 3-1తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. అయితే సిరీస్ గెలిచిన తర్వాత కూడా ఈ టెస్టులో కూడా గెలవాలని భారత్ చూస్తోంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని నిలబెట్టుకోవాలంటే టీమిండియా ఈ మ్యాచ్‌లో తప్పక గెలవాలి. మరోవైపు భారత్ పర్యటనను విజయంతో ముగించాలని ఇంగ్లండ్ జట్టు భావిస్తోంది. మరోవైపు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ రెండు మార్పులు చేశాడు. ఈ సిరీస్‌లో రెండో టెస్టుతో సుదీర్ఘ ఫార్మాట్లో అడుగుపెట్టిన రజత్ పటీదార్ అంచనాలను అందుకోలేకపోయాడు. ఆరు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 63 పరుగులే చేశాడు. దీంతో చివరి టెస్టుకు అతని స్థానంలో దేవ్‌దత్ పడిక్కల్‌ను తీసుకున్నారు. నాలుగో టెస్టుకు విశ్రాంతి తీసుకున్న స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా తిరిగి జట్టులోకి వచ్చాడు. ఆర్ అశ్విన్, జానీ బెయిర్‌స్టోకు ఇది వందో టెస్టు మ్యాచ్. ఇప్పటికే సిరీస్ సొంతం చేసుకున్న భారత్.. చివరి మ్యాచ్‌నూ గెలిచి ఈ సిరీస్‌ను ఘనంగా ముగించాలని రోహిత్ బృందం భావిస్తోంది.

భారత్: యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ(కెప్టెన్), శుభమన్ గిల్, దేవదత్ పడిక్కల్, రవీంద్ర జడేజా, సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్(వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా

ఇంగ్లండ్: జాక్ క్రాలే, బెన్ డకెట్, ఒల్లీ పోప్, జో రూట్, బెన్ స్టోక్స్(కెప్టెన్), జానీ బెయిర్‌స్టో, బెన్ ఫోక్స్(వికెట్ కీపర్), టామ్ హార్ట్లీ, షోయబ్ బషీర్, మార్క్ వుడ్, జేమ్స్ ఆండర్సన్

## చప్పట్లతో అశ్విన్‌ను మైదానంలోకి ఆహ్వానం




టీమిండియా దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తన కెరీర్‌లో 100వ టెస్ట్ మ్యాచ్ ఆడుతున్నాడు. ఈ సందర్భంగా.. ఈరోజు మ్యాచ్‌కు ముందు హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ అశ్విన్‌కు 100వ టెస్టు క్యాప్‌ను అందజేశాడు. అశ్విన్ తన 100 టెస్ట్ సందర్భంగా.. భార్య ప్రీతి నారాయణ్, తన ఇద్దరు కూతుళ్లు ధర్మశాలకు వచ్చారు. క్యాప్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మ్యాచ్ ప్రారంభానికి ముందు అశ్విన్‌కు తోటి ఆటగాళ్లు గార్డ్ ఆఫ్ హానర్ ఇచ్చారు. భారత ఆటగాళ్లు ఇరువైపు నిలుచుని చప్పట్లతో అశ్విన్‌ను మైదానంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా.. అశ్విన్ మాట్లాడుతూ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యాడు. తన విజయంలో కుటుంబం పాత్ర ఉందని చెప్పాడు. 'నాతో పాటు చెన్నయ్‌లో కూర్చొని ఉన్న ఓ వ్యక్తి కూడా ఇది భావోద్వేగ క్షణం. అంటూ తన తండ్రిని గుర్తు చేసుకుంటూ ఎమోషనల్ అయ్యాడు. చిన్నతనంలో నా క్రికెట్ కిట్ బైక్ పెట్రోల్ ట్యాంక్ మీద పెట్టి నన్ను ముందు కూర్చోబెట్టుకొని కోచింగ్‌కు తీసుకెళ్లేవాడు. మా అమ్మ, తాత సహకారంతోనే ఆయన నన్ను ఈ స్థాయికి తీసుకురాగలిగారని భావోద్వేగానికి గురయ్యాడు. అంతేకాకుండా.. నా భార్య ఈ రోజు వరకు నాకు మద్దతుగా ఉంది. నా ఇద్దరు పిల్లలు కూడా నా ప్రయాణాన్ని ఆస్వాదిస్తున్నారు.' అని అన్నాడు. ఈ సందర్భంగా.. అశ్విన్ తన అనుభవంతో యువ క్రికెటర్లకు కొన్ని సూచనలు చేశాడు. 'క్రికెట్‌లో ఐపీఎల్ పాపులర్ టోర్నీ. చాలా మంది యువకులు టీ20 క్రికెట్ ఆడి ఐపీఎల్‌లోకి రావాలనుకుంటున్నారు. అయితే, ఒక్కటి గుర్తు పెట్టుకోవాలి. టెస్ట్ క్రికెట్ జీవితం నేర్పని చాలా పాఠాలను నేర్పుతుంది. ఒత్తిడిని, ప్రతికూలతలను ఎలా అధిగమించాలనేది తెలుస్తాయి.' అని అన్నాడు. తాను టెస్టు క్రికెట్ అంటే ప్రాణంగా భావిస్తానని తెలిపాడు.

## శుభ్‌మన్ గిల్ సూపర్ డైవింగ్ క్యాచ్



ధర్మశాల వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదవ టెస్టులో టీమిండియా బ్యాటర్ శుబ్‌మన్ గిల్ కళ్లు చెదిరే క్యాచ్ పట్టాడు. పరిగెత్తుకుంటూ వెళ్లి.. డైవ్ చేస్తూ అద్భుతమైన క్యాచ్‌ను అందుకున్నాడు. ఇది చూసిన ప్లేయర్స్, ఫాన్స్ ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీడియో చూసిన నెటిజన్స్ గిల్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. 'సూపర్ గిల్', 'గ్రేట్ క్యాచ్' అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఐదవ టెస్టు మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్లు జాక్ క్రాలే, బెన్ డక్కెట్ నిలకడగా ఆడారు. అయితే 18 ఓవర్‌లోని చివరి బంతిని మణికట్టు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ గుగ్లీగా సంధించగా.. బెన్ డకెట్ లాంగ్ ఆఫ్ మీదగా భారీ షాట్ ఆడటానికి ప్రయత్నించాడు. షాట్ సరిగ్గా కనక్ట్ కాకపోవడంతో.. ఎక్స్‌ట్రా కవర్స్ దిశగా బంతి గాల్లోకి లేచింది. కవర్స్‌లో ఫీల్డింగ్ చేస్తున్న శుభ్‌మన్ గిల్ పరిగెత్తుకుంటూ వెళ్లి.. డైవ్ చేస్తూ క్యాచ్ అందుకున్నాడు. దాంతో డకెట్ నిరాశగా పెవిలియన్ చేరాడు. తొలి రోజు ఆటలో రెండో సెషన్ ప్రారంభమైంది. క్రీజ్‌లోకి జో రూట్, జాక్ క్రాలే ఉన్నారు. 34 ఓవర్లు ముగిసేసరికి 2 వికెట్ల నష్టానికి 129 రన్స్ చేసింది. క్రాలే (75), రూట్ (13) పరుగులతో క్రీజులో ఉన్నారు. 26వ ఓవర్లో క్రాలే ఇచ్చిన క్యాచ్‌ను షార్ట్ లెగ్‌లో సర్ఫరాజ్ ఖాన్ అందుకున్నా.. అంపైర్ ఔట్ ఇవ్వలేదు. భారత్ కెప్టెన్ రోహిత్ శర్మ రివ్యూకి వెళ్లకపోవడంతో క్రాలే బతికిపోయాడు. రివ్యూలో బంతి బ్యాట్‌కు తగిలినట్టు తేలింది.




## నటులకు ఆత్మగౌరవం ముఖ్యం

### కంగనా పోస్ట్‌తో మరోమారు మంటలు

నిత్యం ఏదో ఓ వివాదంలో ఉండే కంగనా రనౌత్ మరోసారి వార్తల్లోకెక్కారు. ఈసారి ఇన్‌డైరెక్ట్‌గా తన ఇండస్ట్రీపైన, సెలబ్రిటీలపైనే సెటైర్లు వేసి బాలీవుడ్‌లో మంట లేపింది. ఇప్పుడు ఈ విషయం హిందీ పరిశ్రమతో పాటు సోషల్ మీడియాలోనూ హాట్ టాపిక్‌గా మారింది. ఏ విషయం మనసులో దాచుకోకుండా మోహం మీద కొట్టినట్లు చెప్పే ఈ ముద్దుగుమ్మ తాజాగా నటులకు ఆత్మగౌరవం ముఖ్యమంటూ ఓ పోస్టు పెట్టి అగ్గి రాజేసింది. విషయానికొస్తే.. ఈ మధ్య గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో అంబానీ ఇంట్లో అనంత్, రాధికల ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ మూడు రోజుల పాటు జరిగిన సంగతి తెలిసిందే. ఈ వేడుకలకుదే , విదేశాల నుంచి చాలా మంది పెద్ద ప్రముఖులు హజరైన సంగతి తెలిసిందే. అదేవిధంగా బాలీవుడ్ నుంచి కూడా దాదాపు టాప్ స్టార్స్ హీరో హీరోయిన్స్ అందరు పాల్గొనడమే కాక ఆడి పాడారు. ఆ వీడియోలు కూడా సామాజిక మాధ్యమాల్లో బాగానే వైరల్ అయ్యాయి. అయితే ఈ కార్యక్రమంలో బాలీవుడ్ క్వీన్‌గా పేరు సంపాదించుకున్న కాంట్రవర్సీ క్వీన్ కంగనా రనౌత్ పార్టిసిపేట్ చేయలేదు కానీ పరోక్షంగా ఆ కార్యక్రమంలో పాల్గొన్న వారిపై కామెంట్లు చేసింది. దీంతో ఈ అంశం నార్త్‌లో బాగా చర్చనీయాంశం అవుతోంది. అసలు ఆమె సోషల్‌మీడియాలో పెట్టిన పోస్టు సారాంశం ఏంటంటే.. ప్రతి ఒక్కరికి డబ్బుకంటే ఆత్మగౌరవం ముఖ్యమని నేను నా సెల్ఫ్ రెస్పెక్ట్‌ను చంపుకోలేనంటూ గతంలో లతా మంగేష్కర్ ఓ ఇంటర్వ్యూలో చెప్పిన మాటలను కంగనా రనౌత్ గుర్తు చేసింది. గతంలో లతా మంగేష్కర్ గారు చెప్పిన మాటలను నేను ఇప్పటికీ తూచా తప్పకుండా పాటిస్తానని, అవతలి వారు ఎంత ధనవంతులైనా వారెంత డబ్బిచ్చినా పెళ్లిళ్లలో పాడనని చెప్పి తను మరణించేంత వరకు ఆ మాట మీదనే ఉందన్నారు. నేను పుట్టి ఈ స్థాయికి వచ్చేంత వరకు కూడా ఆర్థికంగా చాలా ఎదురు దెబ్బలు తిన్నప్పటికీ, అవతలి వాళ్లు కోట్లలో డబ్బు ఇస్తామని చాలా సార్లు ఆఫరిచ్చినా వేరే వాళ్ల వేడుకల్లో డ్యాన్సులు చేయలేదని, చివరకు ఐటమ్ సాంగ్స్ కూడా చేయలేదని కంగనా రనౌత్ స్పష్టం చేశారు.

## విమానంలో ప్రభాస్ ఫోటో తీసిన దిశాపటాని



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కల్కి 2898 ఏడీ'. సైన్స్ ఫిక్షన్ జానర్‌లో వస్తున్న ఈ చిత్రానికి మహానటి సినిమా ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా భారతీయ పురాతన ఇతిహాసం మహాభారతం కాలం నుంచి ప్రారంభమై 2898 సంవత్సరంతో పూర్తయ్యే స్టోరీతో ఈ మూవీ రానుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అయితే కల్కి టీం ప్రస్తుతం ఇటలీలో ఉన్నారు. ఇటలీలోని ఓ ఐలాండ్‌లో ప్రభాస్, దిశాపటానీపై వచ్చే రొమాంటిక్ సాంగ్ తెరకెక్కిస్తున్నారు. ఇక ఆ షూటింగ్ సెట్స్ నుంచి మూవీ టీం, టెక్నికల్ వర్కింగ్ ఫోటోలు కొన్ని వచ్చి ఇప్పటికే వైరల్ అయ్యాయి. తాజాగా చిత్రయూనిట్ మరో ఆసక్తికర ఫోటోని పోస్ట్ చేసింది. ఈ షూటింగ్‌లో భాగంగా.. ఫ్లైట్‌లో వెళుతున్న ప్రభాస్‌ను దిశాపటానీ ఫోటో తీసింది. ఇక దిశా ఈ ఫొటో తీస్తున్న సమయంలో తీసిన ఫోటోని కల్కి టీం సోషల్ మీడియాలో షేర్ చేసింది. ప్రస్తుతం ఈ స్టిల్ నెట్టింట ఫుల్ వైరల్‌గా మారింది.

## విశ్వక్‌సేన్ గామి నేడు విడుదల

విశ్వక్ సేన్ హీరోగా తెరకెక్కిన తాజా చిత్రం 'గామి' విద్యాధర్ కాగిత ఈ మూవీతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. చాందినీ చౌదరి కథానాయిక. మార్చి 8న విడుదలకానుంది. ఈ నేపథ్యంలో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు. అడివి శేష్, హనురాఘవపూడి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

'విద్యాధర్ కాగిత వంటి గొప్ప వ్యక్తిని నేను జీవితంలో చూడలేదు. తన మాటపై ఉన్న నమ్మకంతో ఈ సినిమా చేశాను. మంచి కథ కచ్చితంగా హిట్ అవుతుంది. ప్రేక్షకుల్ని కట్టిపడేసే సన్నివేశాలు ఇందులో ఉన్నాయి. శివరాత్రికి విడుదల చేయాలని అనుకోలేదు. ఇది దైవ నిర్ణయం. విభిన్నమైన కథతో తెరకెక్కిన ఈ సినిమా ప్రేక్షకుల మదిలో నిలిచిపోతుంది. మంచి సినిమా చూశామన్న ఫీలింగ్ అందరికీ కలుగుతుంది. ఎంతో రిస్క్ చేసి దీన్ని తెరకెక్కించాం. అందరూ గర్వపడే సినిమా ఇది. మా కష్టానికి తగిన ఫలితం దక్కుతుందనే నమ్మకం ఉంది. చాందినీ చౌదరి ఈ సినిమా కోసం కష్టపడింది. మార్చి 8న థియేటర్‌లో కలుద్దాం' అని విశ్వక్‌సేన్ అన్నారు.



తాజాగా రాజమౌళి దీనిపై ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. కఠోరమైన కృషి ఉంటే అసాధ్యమైన కలలు సాకారమవుతాయి. 'గామి' గురించి దర్శకుడు, నిర్మాత ఎంత కష్టపడ్డారో నాతో చెప్పినప్పుడు ఈ మాట గుర్తొచ్చింది. ఇందులోని విజువల్స్ చూస్తే నాలుగేళ్ల నుంచి వాళ్లు ఎంత కష్టపడ్డారో అర్థమైంది' అంటూ చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. దీంతో ఈ చిత్రంపై అంచనాలు నెలకొన్నాయి.

## రామ్‌చరణ్ బర్త్‌డే కానుక

### 23న నాయక్ రీ రిలీజ్‌కు సన్నాహాలు




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ బర్త్ డే కానుకగా ఆయన నటించిన సూపర్ డూపర్ హిట్ చిత్రం నాయక్ రీ రిలీజ్ కానుంది. రామ్ చరణ్ సరసన అందాల భామలు కాజల్ అగర్వాల్ అమలాపాల్ నటించిన ఈ చిత్రానికి వి.వి.వినాయక్ దర్శకత్వం వహించగా, డి.వి.వి.దానయ్య నిర్మించిన సంగతి తెలిసిందే. దాదాపు పన్నెండేళ్ల క్రితం వచ్చిన ఈ చిత్రం అభిమానులతో పాటు ప్రేక్షకులను ఎంతగానో అలరించింది. ఈ నేపథ్యంలో ఈ చిత్రం రీ రిలీజ్ అయితే మళ్ళీ చూడాలని ప్రేక్షకాభిమానులు కోరుకుంటున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రముఖ నిర్మాత నట్టి కుమార్ ఈ చిత్రాన్ని రీ రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సందర్భంగా నట్టి కుమార్ మాట్లాడుతూ, 'మార్చి 27న రామ్ చరణ్ బర్త్ డేని పురస్కరించుకుని, కాస్త ముందుగా మార్చి 23న ఈ చిత్రాన్ని రీ రిలీజ్ చేస్తున్నాం. ఇందులో రామ్ చరణ్ తన పాత్రకు ప్రాణ ప్రతిష్ట చేశారు. హీరోయిన్లు కూడా పోటీ పడి నటించారు. మిగతా పాత్రధారులు కూడా తమ పాత్రలలో ఒదిగిపోయారు. చిత్రంలో అన్ని అంశాలు ఉన్నాయి. కామెడీకి కూడా పెద్ద పీట వేశారు. తమన్ సంగీతాన్ని అందించిన ప్రతీ పాట హైలైట్ గా ఉంటుంది. ఛోటా కె.నాయుడు సినిమాటోగ్రఫీ ఓ ఆకర్షణగా నిలుస్తుంది' అని అన్నారు.

## నేడు కన్నప్ప ఫస్ట్ లుక్ విడుదల




టాలీవుడ్ హీరో మంచు విష్ణు హీరోగా రూపొందుతోన్న తాజా సినిమా 'కన్నప్ప' దూర్జటి విరచిత 'శ్రీకాళహస్తీశ్వర మహత్యం' కావ్యం ఆధారంగా మంచు విష్ణు నిర్మిస్తున్న ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ న్యూజిలాండ్‌లో జరుగుతుంది. ఇక అత్యంత భారీ బ్జడెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం రూపొందుతోంది. ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే మోషన్ పోస్టర్ విడుదల చేసిన విషయం తెలిసిందే.తాజాగా మూవీ నుంచి మేకర్స్ 'కన్నప్ప' ఫస్ట్ లుక్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మహా శివరాత్రి కానుకగా.. మార్చి 08 మధ్యాహ్నం 2.55 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇక ఈ చిత్రంలో అగ్ర హీరో ప్రభాస్ శివుడి పాత్రలో నటించబోతున్నారు. ఈ విషయాన్ని మంచు విష్ణు అధికారికంగా వెల్లడించారు. కన్నప్ప మొదట నాస్తికుడు అన్న విషయం తెలిసిందే. ఆ తర్వాత శివుడికి భక్తుడిగా మారతాడు. ఇక అతడు శివుడి భక్తుడిగా ఎలా మారాడు అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. అయితే భక్త కన్నపస్ప పేరుతో కృష్ణంరాజు గతంలోనే హిట్ సినిమా అందించారు.

Edited printed published and owned by soyineni mahesh, RNI Reg no. APTEL/2001/5268 printed at m/s Ganesh printers ramantapur Hyderabad, published at m/s bavani publication trust Plot No C-1/2c idl uppal hydrabad-500039 chieff editor : s.mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor musherabad hydrabad -500020